

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 169 | ది. 7-9-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 169 | Date : 7-9-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


## చంద్రగ్రహణం : ఆలయంలో దర్శనాలు నిలిపివేత

**యాదగిరిగుట్ట,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను ఆ రోజు మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు.ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు.

# సవ్యంగా ఎరువుల సరఫరా....
# డిమాండ్ మేరకు రైతులకు అందజేత

**జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ లో సిఎం చంద్రబాబు**

- ప్రస్తుతం అన్ని జిల్లాల్లో కలిపి అందుబాటులో 77 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు
- మరో 10 రోజుల్లో రానున్న 41 వేల టన్నుల ఎరువులు
- ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి
- రబీ నాటికి వెబ్ ల్యాండ్, ఈ-పంట అనుసంధానంతో అన్నదాతలకు ఎరువుల పంపిణీ



**అమరావతి,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని....రైతులకు డిమాండ్ మేరకు ఎరువులు అందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు వివరించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు శనివారం టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఎరువుల సరఫరాపై రైతుల నుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా సీఎం రివ్యూ చేశారు. అధికారులు ఇచ్చే సమాచారంతో పాటు ఆయా జిల్లాల నుంచి తెప్పించుకున్న సమాచారాన్ని పోల్చి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ఏఏ జిల్లాల్లో ఎంతెంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి...డిమాండ్ ఎలా ఉంది అనే విషయాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**డిమాండ్ కు సరిపడా ఎరువుల లభ్యత..** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. రేపు కాకినాడ పోర్టుకు ఒక వెజల్ వస్తోందని...దీని నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్రంలో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు. ఇవి కాకుండా మరో 10 రోజుల్లో 41 వేల టన్నుల ఎరువులు రాష్ట్రానికి అదనంగా రానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. అయితే బాపట్ల, కృష్ణా, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొరత ఉందని... ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ సమస్య కూడా సత్వరమే పరిష్కరించాలని సిఎం సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి...జిల్లా కలెక్టర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎరువుల సరఫరాను పరిశీలించాలని సిఎం సూచించారు. ఎరువుల లభ్యత గురించి రైతులకు వివరించి వాళ్లు ఎటువంటి ఆందోళన పడకుండా చూడాలన్నారు. అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాను రైతులకు కల్గించాలని చెప్పారు. వచ్చే రబీలో వెబ్ ల్యాండ్ –ఈ పంట అనుసంధానంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువులు సరఫరా చేపట్టాలని అధికారులకు సిఎం సూచించారు. దీని కోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని చెప్పారు. ఎవరు ఎంత పంట వేస్తారో ఈ పంట నమోదు ద్వారా చూసి వారికి అవసరమైన మేరకు ఎరువులు ఇచ్చే మెకానిజం తీసుకురావాలి.... దీని కోసం అవసరమైన డేటా అనుసంధానం జరగాలని సిఎం అధికారులకు చెప్పారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యత తీసుకుని రైతులకు ఎరువుల సరఫరాపై అవగాహన కల్పించడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అన్ని జిల్లాల్లో ఈ తరహా కార్యక్రమం చేపట్టి...ఎరువుల సరఫరాలో ఉన్న అన్ని అనుమానాలను తొలగించాలని చెప్పారు. అధికారులు సత్వర స్పందన, సమన్వయంతోనే స్పందించే ప్రభుత్వంగా ప్రజలు గుర్తిస్తారని అధికారులకు సీఎం తెలిపారు.

## మాతృభాషపై ప్రేమ పెరగాలి

**-మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**



**విజయవాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** అతిపెద్ద ప్రపంచ ఆర్థికశక్తిగా మనదేశం అభివృద్ధి చెందడం కన్నా ముందు సాంస్కృతిక శక్తిగా ఎదగాలని, జాతి నిర్మాణంలో మాతృభాష పాత్ర కీలకమని, స్వభాషపై ప్రతి ఒక్కరికి ప్రేమ, నమ్మకం ఉండాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. శనివారం విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు శాఖ, చెన్నపురి తెలుగు అకాడమి సంయుక్త నిర్వహణలో ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా తూమాటి సంజీవరావు సంకలనం చేసిన 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' గ్రంథాన్ని పి.బి.సిద్ధార్థ ఆడిటోరియంలో వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య అధ్యక్షత వహిస్తూ వెంకయ్య నాయుడు సేవే పరమావధిగా తెలుగు వెలుగును ప్రపంచవ్యాప్తం చేశారని కొనియాడారు. విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సూరం శ్రీనివాసులు మాట్లాడుతూ, తెలుగుభాష వెలుగులీనడానికి పదసంపద పెంచుకోవాలని, వాక్య నిర్మాణం మారనంత వరకు ఆదాన ప్రక్రియ కొనసాగాలన్నారు. ఈ సందర్భంగా గ్రంథ ప్రతిని సహాయాచార్యులు డాక్టర్ సశ్రీ, డాక్టర్ వై.పూర్ణచంద్రరావులకు వెంకయ్యనాయుడు అందజేశారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి.జంపాల, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ప్రశాంతం

## – డిజిపి డాక్టర్ జితేందర్





**హైదరాబాద్,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** గణేష్ నిమజ్జనం రాష్ట్రంలో ప్రశాంతంగా కొనసాగుతుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శనివారం డిజిపి తన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో సమీక్షించారు. శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, పి అండ్ ఎల్ ఐజిపి ఎం. రమేష్, శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్ తదితరులతో కలిసి డిజిపి ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ముందస్తుగానే అన్ని ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశామని సీనియర్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనం మధ్యాహ్నం రెండు గంటల లోపు పూర్తయిందని , సాయంత్రం నుంచి ట్యాంక్‌బండ్, హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో భారీ ఎత్తున నిమజ్జనాలు జరగనున్నాయన్నారు. ప్రజలు, మండప నిర్వాహకులు వినాయక విగ్రహాలను త్వరగా నిమజ్జనానికి తీసుకురావాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని డిజిపి కోరారు. భద్రతా ఏర్పాట్ల కోసం అదనపు సిబ్బందిని ఇతర జిల్లాల నుండి రప్పించామని, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌ల పరిధిలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.నిమజ్జనాలు ఎక్కడా ఆటంకం లేకుండా ప్రశాంతంగా కొనసాగుతున్నాయన్నారు. డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే చేస్తూ, డిజిపి కార్యాలయం మరియు బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్ట్, ఆర్పీఎఫ్, టీజీఎస్పీ బెటాలియన్స్, తదితర శాఖల సిబ్బంది కూడా పాల్గొంటున్నారని, ఈసారి ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు కూడా నిమజ్జన విధులు నిర్వహిస్తున్నారన్నారు. నిమజ్జన కార్యక్రమాలను సమయానుసారం పూర్తి చేసి, పోలీసులు సూచిస్తున్న భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అందరూ సహకరించాలని డిజిపి ప్రజలను కోరారు.

# మానవ సేవతోనే సమాజ వికాసం

**• ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**





**హైదరాబాద్,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరూ 'మానవ సేవే – మాధవ సేవ' అనే భావనతో ముందుకొచ్చి తోటివారికి సాయం చేస్తేనే సమాజం పురోగమిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం బాచుపల్లిలో 'కామరాజు అన్నపూర్ణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'కాలేజ్ ఫీ రెన్యూవల్స్ ప్రోగ్రామ్ ఫర్ ది అకడమిక్ ఇయర్ 2025-26 & ఇంటరాక్ట్ విత్ స్టూడెంట్స్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'జనాభాకు అనుగుణంగా ప్రజల అవసరాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో కేవలం ప్రభుత్వాలు మాత్రమే కృషి చేస్తే సరిపోదు. సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే సామాజిక బాధ్యతతో కూడిన ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. ముఖ్యంగా కామరాజు అన్నపూర్ణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ లాంటి స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం. ఎంతో మందికి స్ఫూర్తిదాయకం' అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 'సమాజం మనకేమిచ్చిందన్నది కాదు, మనమేమిచ్చామన్నది ముఖ్యం. అన్నదానంతో పాటు విద్యాదానం చాలా ముఖ్యం. విద్య అనేది కేవలం ఒక డిగ్రీ కాదు, అది ఒక వ్యక్తి భవిష్యత్తును మార్చే శక్తి. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మంది పేద విద్యార్థుల చదువుకు సాయం చేస్తుండటం నిజంగా ప్రశంసనీయం. అందరికీ ఆదర్శనీయం' అని కొనియాడారు. 'సామాజిక సేవ అంటే కేవలం డబ్బులు ఖర్చు చేయడం మాత్రమే కాదు. ఒక చిరునవ్వు, మంచి మాట, చిన్న సహాయం కూడా సేవే. ఇప్పుడు మనం చేసే మంచి పనులు మనతోనే ఆగిపోవు. అవి మన పిల్లలకు, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయి' అని వివరించారు.

## సెంట్రల్ జైలు నుంచి ఎంపీ మిథున్ రెడ్డి విడుదల



**రాజమండ్రి,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారిన ఏపీ లిక్కర్ స్కాం కేసు లో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయగా అతను జైల్లో ఉన్నారు. అయితే ఈ రోజు ఉదయం అతనికి ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో శనివారం సాయంత్రం ఎంపీ మిథున్ రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదల అయ్యారు. కాగా సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఆయనకు కోర్టు ఈ మధ్యంతర బెయిల్ ఇచ్చింది. కాగా ఈ ఎన్నికల్లో వైసీపీ ఎన్డీయే అభ్యర్థి కి మద్దతిచ్చిన విషయం తెలిసిందే. కాగా ఎన్నికల అనంతరం ఈ నెల 11న సరెండర్ కావాలని మిథున్ రెడ్డి కి కోర్టు ఆదేశించింది. ఇదిలా ఉంటే ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టు అయిన ధనుంజయ్ రెడ్డి ,కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 2 ష్యూరిటీలు ఇవ్వాలని, ముగ్గురి పాస్పోర్ట్లను కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది.


## శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం

బంటుమిల్లి రోడ్, గుడివాడ టౌన్, కృష్ణాజిల్లా.

### షార్ట్ సీల్డు టెండర్/కొటేషన్ ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ టౌన్, బంటుమిల్లి రోడ్ లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం నందు వార్షిక శ్రీ దేవి శరన్నవరాత్రులు (దసరా) సందర్భముగా ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ ప్రకారంగా ది.08.09.2025 వ తేదీ గం. 10:00 ల నుండి మధ్యాహ్నం గం.1:00 ల వరకు టెండర్ షెడ్యూల్/కొటేషన్ ఇచ్చుట మరియు మధ్యాహ్నం గం.2:00 ల లోపు టెండర్/కొటేషన్ షెడ్యూల్ తీసుకున్న వారు పూర్తి చేసిన టెండర్లను / కొటేషన్ లను దేవస్థానం వారు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ లో వేయుట, తదుపరి మధ్యాహ్నం గం. 3:00 లకు హాజరయిన టెండర్ దారుల సమక్షంలో శ్రీ తనిఖీ అధికారి దేవదాయ ధర్మదాయ శాఖ, గుడివాడ వారి పర్యవేక్షణలో సదరు సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే టెండర్ బాక్స్ ను తెరిచి అందు వచ్చిన టెండర్లను తీసుకొనబడును. ఆసక్తి గలవారు సదరు టెండర్లలో పాల్గొనగలరు.

| వ. నెం. | టెండర్ వివరములు | టెండర్ కాలపరిమితి | ధరావత్తు మొత్తము రూ. | టెండర్ షెడ్యూల్ ఖరీదు |
|---|---|---|---|---|
| 1 | ఎలక్ట్రికల్ డేకరేషన్ | ది.20.09.2025 వ తేదీ నుండి ది.04.10.2025 వ తేదీ వరకు | రూ.10,000/- | 500/- |
| 2. | సౌండ్ సిస్టం | | రూ.5,000/- | 100/- |
| 3. | కిరణా సరుకులు సప్లయి | | రూ.15,000/- | 500/- |
| 4. | పూలదండలు విడిపువ్వులు | | రూ.10,000/- | 500/- |

**గమనిక :-** పైన తెలిపిన టెండర్ లకు సంబందించిన టెండర్ షెడ్యూల్ ది. 08.09.2025 వ తేదీ సోమవారం గం. 10:00 ల నుండి మధ్యాహ్నం గం.1:00 లోపు టెండర్లు తీసుకున్నవారు ముందుగా కార్యనిర్వహణాధికారి, శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానము పేరు మీద బ్యాంకు తీసుకుని షెడ్యూలతో పాటు జతపరిచి పూర్తి చేసిన టెండర్లను / కొటేషన్ లను దేవస్థానం వారు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ లో మధ్యాహ్నం గం.2:00 ల లోపు వేయవలెను. తదుపరి మధ్యాహ్నం గం.3:00 లకు హాజరు అయిన టెండర్ దారుల సమక్షంలో టెండర్ బాక్స్ లను తెరవబడును. ఇతర వివరములు దేవస్థానం వారి కార్యాలయము పనివేళలలో స్వయంగా గాని ఫోన్ ద్వారా గాని అడిగి తెలుసుకొనగలరు.

**ముఖ్య గమనిక:- బ్యాంకు డిడి లేని టెండర్ కాపీలు /సంతకము లేని షెడ్యూల్ అంగీకరించబడవు.**

శ్రీ అమ్మవారి స్వామివారి సేవలో

సం//- కందుల వేణు గోపాల రావు
కార్యనిర్వహణాధికారి
సెల్: 9705927116



## దావా సమను

**In the Court of the Hon'ble Vth Addl. Civil Judge(Junior Division) At Vijayawada.**

O.S. No. 1137/2023

Between :
Pemma Naga Mani
-----------Plaintiff
And
G. Jayaraju
-----------Defendant

To,
Defendant :
G. Jayaraju, S/o. Kondaiah, R/o.77-27-58, Opp. Water Tank, Santhi Nagar, Prakash Nagar, Vijayawada

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 22-9-2025 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు పై తేదీన శ్రీ కోర్టులో ఉదయం 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని ఎడల ఈ దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

**వాయిదా తేది : 22-9-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**CHILUKURI VEERA RAJU**
ADVOCATE
# 24-11/2-31, Bhavajipet, 3rd Lane, Donepudivari Street, Vijayawada-3.
Cell No. 98491 39522, 95058 19363.

06-9-2025.



## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వారి దేవస్థానం

పెనుగంచిప్రోలు గ్రామం, మరియు మండలం,
యన్.ఆర్ జిల్లా.

### టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

యన్.టి.ఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, మరియు గ్రామంలో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు అప్పగించిన తేది నుండి ఒక సంవత్సరము కాలపతిమితికి దేవస్తానమునకు విచ్చేయు వక్తులకు తిలకధారణ చేసుకునే హక్కునకు ది. 19/09/2025 ఉదయం 11.00 గంటలకు టెండరు కం బహిరంగ వేలం నిర్వహించబడును.

| వ.నెం. | వివరము | ధరావత్తు | కాలపరిమితి |
|---|---|---|---|
| 1. | శ్రీ అమ్మవారి దేవస్థానం నకు విచ్చేయు భక్తులకు రాజగోపురం వద్ద, కేశఖండన శాల వద్ద, పార్కింగ్ వద్ద, వాహన పూజల వద్ద తిలక ధారణ చేసుకునే హక్కునకు | 25,000 | అప్పగించిన తేది నుండి ఒక సంవత్సరము కాలపరిమితికి |

1) సంస్థకు బకాయి ఉన్నవారు గాని, ఇతరాత్రా లావాదేవీలు ఉన్నవారు గాని, సిబ్బంది, హిందూయేతర మతస్థులు గాని టెండరు దఖలు చేయుటకు, వేలంలో పాల్గొనుటకు అనర్హులు..
2) టెండరు షెడ్యూల్స్ ది.10.09.2025 నుండి ఇవ్వబడును, టెండరు దరఖాస్తులు రూ. 1,000 - GST 18% రుసుము చెల్లించి దేవస్థానం వారి నుండి రసీదు పొందవలెను.
3) ఇతర వివరముల కొరకు దేవస్థానం కార్యాలయం పనిచేయు వళలో 8008192588, 9441471445 వారి సంప్రదించవచ్చును.

శ్రీ అమ్మవారి సేవలో

శ్రీ జంగాల శ్రీనివాసరావు, చైర్మన్
మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

బి.హెచ్. వి.యస్.యన్.కిషోర్ కుమార్
డిప్యూటీ కమిషనర్ & కార్యనిర్వహణధికారి


## అసెంబ్లీకి రాకపోతే ఉప ఎన్నికలే:

**- రఘురామకృష్ణరాజు హెచ్చరిక**

**అమరావతి,సెప్టెంబరు 6 (వార్తా ప్రభ) :** ప్రతిపక్ష హోదా దక్కలేదనే కారణంతో వైసీపీ శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తే, వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హెచ్చరించారు. నిబంధనల ప్రకారం అవసరమైన సంఖ్యాబలం లేకపోయినా, ప్రతిపక్ష హోదా కోసం జగన్ ఒక చంటి పిల్లాడిలా మారాం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. "అసెంబ్లీ నిబంధనల ప్రకారం 10 శాతం, అంటే కనీసం 18 స్థానాలు గెలిచిన పార్టీకే ప్రతిపక్ష హోదా లభిస్తుంది. ఈ సాధారణ విషయం తెలిసినప్పటికీ జగన్ అనవసరంగా పట్టుబడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. చట్టసభలకు వరుసగా 60 రోజుల పాటు సభ్యులు గైర్హాజరైతే, వారి సభ్యత్వం వాటంతటఅదే రద్దవుతుందనే నిబంధనను ఆయన గుర్తుచేశారు. తాను డిప్యూటీ స్పీకర్‌గా, వైసీపీ సభ్యులు సభా కార్యకలాపాల్లో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. "వారు సభకు రాకుండా, ఉప ఎన్నికలనే కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది.

## విద్యార్థులకు క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ



**గానుగ పాడు (తిరువూరు రూరల్),సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గానుగ పాడులో 9వ తరగతి చదువు తున్న విద్యార్థులకు పాఠశాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్ రూపొందించిన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె. బాబా సాహెబ్ పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు వి. సాయిరాం,ఎస్. రామారావు, వి. భూపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న డాక్టర్ సుధాకర్ పోడ



**విజయవాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ పోడకు జీవశాస్త్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం (కేటగిరీ–II) లభించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా డాక్టర్ పోడ స్వీకరించారు. ఈ సందర్భంగా నేతలు డా. పోడ ఉన్నత విద్యా రంగానికి, జీవశాస్త్ర పరిశోధనలకు చేసిన విశేష సేవలను కొనియాడారు. బోధన, మార్గదర్శకత్వం, ఆధునిక పరిశోధన రంగాల్లో డా. పోడ నిరంతర కృషి చూపుతూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆహార భ్రష్టత, మైకోటాక్సిన్లు, యాంటీబయాటిక్ అవశేషాలను గుర్తించడానికి బయోసెన్సర్లు, లేటరల్ ఫ్లో అస్సేలు, ఈలిసా ప్లాట్‌ఫార్మ్‌లు రూపకల్పనలో విశేష పరిశోధనలు చేశారు. అలాగే నానోకణాల గ్రీన్ సింథసిస్ ద్వారా వైద్య, వ్యవసాయ రంగాల్లో వినూత్న పరిశోధనలకు మార్గం సుగమం చేశారు. సమాజ ప్రయోజనాలకు అనువైన విధంగా పరిశోధనలను మలచడం, విద్యార్థులకు ఉన్నతమైన బోధన అందించడం ద్వారా డా. పోడ గణనీయమైన పాత్ర పోషించారు. ఈ పురస్కారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విద్యా ప్రాముఖ్యతను మరింత ఇనుమడింప చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తోంది.

## వినూత్నానికి కేరాఫ్ మన కెవిఆర్



**విస్సన్నపేట,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కెవిఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల కీర్తి దశ దిశలా మారుమ్రోగేందుకు సమిష్టిగా కృషి చేస్తామని ముక్తకంఠంతో అధ్యాపక బృందం ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ప్రతి జూనియర్ కళాశాల సర్వసాధారణంగా కొత్త కొత్త ఎడ్యుకేషన్ కోర్సులను ఏర్పాటు చేసేందుకు పోటీ పడుతూ ఉంటాయని మన కె.వి.ఆర్ జూనియర్ మరియు ఒకేషనల్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు జీవిత గమనానికి దిక్సూచిలా ఇంటర్ విద్యనుండే మెరుగైన మన్నికైన ఉద్యోగాలు సాధించే లక్ష్యంగా పునాదులు వేయడం జరుగుతుందన్నారు. పలు ఉద్యోగాలకు కోచింగ్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ జాబ్ ట్రైనింగ్ తదితరాలను కింగ్డమ్ ఎడ్యుకేషన్ ద్వారా అందిస్తున్న ఏకైక జూనియర్ కాలేజీ మనదే అనే సంస్థ అధినేత కె.వి.ఆర్ అన్నారు. శనివారం జరిగిన వెల్ కం పార్టీ కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. ముఖ్య అతిధులుగా హాజరైన విశ్రాంత ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ముంగా జయరాజు, సత్తుపల్లి తేజా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ లకు సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో పట్టు శాలవాలతో ఘన సన్మానం నిర్వహించారు. హాజరైన వారందరికి కెవిఆర్ విద్యా సంస్థ అధినేత కె.వి.ఆర్ అభినందనలు తెలిపారు.

## వైభవంగా శ్రీకాకుళేశ్వర స్వామి శాంతి కళ్యాణం

- ముగిసిన పవిత్రోత్సవాలు.
- స్వామి సేవలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దంపతులు



**ఘంటసాల/అవనిగడ్డ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** చారిత్రక గ్రామమైన శ్రీకాకుళం గ్రామంలో వేంచేసియున్న శ్రీకాకుళేశ్వరస్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం స్వామి వారి శాంతి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ – విజయలక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామివార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి అశీర్వచనాలు అందించి, శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఉదయం నుంచి దేవస్థానం ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం భాస్కరాచార్యులు నేతృత్వంలో వేద పండితుల వేద మంత్రోచ్చారణల నడుమ విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పవిత్ర విసర్జన, మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ స్వామివార్లకు శాంతి కల్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

# భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి :: సీపీఐ డిమాండ్




**రాజాం,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు తీసుకొని నిర్ణయం తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంటేశ్వర్ యాదవ్ అన్నారు. శనివారం శ్రీనివాస థియేటర్ రోడ్డు కూర్మనాయుడు హాస్పిటల్ జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడింది. ఆక్వా, టెక్స్టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయి. దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నాయి. ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి మన రాష్ట్రం నుండి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు. అలాగే గార్మెంట్స్, టెక్స్టైల్స్ రంగాల్లో అనకాపల్లి, శ్రీసత్యసాయి, గుంటూరు, పల్నాడు వంటి జిల్లాల్లోని ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తోంది. ఇందులో అత్యధికులు మహిళా శ్రామికులు కావడం గమనార్హం. మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతున్నదనీ అన్నారు..అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమానాలు విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయన్నారు. ఇప్పటికే అమెరికా వెళ్లినవారి పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా ఉందనీ,ఇన్ని విధాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మనకపోవడం గర్హనీయం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏమాత్రం ప్రయత్నించకపోవడం సరికాదనీ,ట్రంప్ తో సహా అమెరికా పెత్తందార్లు మనదేశాన్ని అవమానపరుస్తూ ప్రకటనలు చేస్తున్నా మోడీ ప్రభుత్వం కిమ్మనడం లేదన్నారు.మన దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, సార్వభౌమత్వ పరిరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేస్తూ, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ కార్యదర్శి కనకరాజు, గంగరాజు, గుండెల సారయ్య , నెయ్యిల ప్రకాష్ , సీత తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజధాని వైభవాన్ని ప్రతిబించేలా అమరావతి ప్రాపర్టీ పెస్టివల్ 2025

- జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నారెడ్కో) రాష్ట్ర ఛైర్మన్ గద్దె చక్రధర్
- ప్రదర్శనలో వినియోగదారులకు ప్రత్యేక రాయితీలు, తక్షణ రుణ మంజూరు
- ప్రాపర్టీ ఫెస్టివల్ ప్రారంభ సూచనగా ప్రత్యేక కార్యక్రమం, వీడియో ఆవిష్కరణ




**విజయవాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** రాజధాని వైభవాన్ని ప్రతిబించేలా ఏర్పాటు చేస్తున్న అమరావతి ప్రాపర్టీ పెస్టివల్ 2025ను సద్వినియోగం చేసుకోవాలని జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నారెడ్కో) రాష్ట్ర ఛైర్మన్ గద్దె చక్రధర్ అన్నారు. అందరికీ అందుబాటు ధరలలో సొంత ఇంటి కలను నెరవేర్చుకునే శుభతరుణం ఇదేనన్నారు. శనివారం నగరంలోని పార్క్ హయత్ లో ప్రాపర్టీ ఫెస్టివల్ ప్రారంభ సూచనగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవానికి సంబంధించి అన్ని విశేషాలతో తీర్చిదిద్దిన దృశ్య శ్రవణ ప్రదర్శనను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రధర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్థిరాస్తి రంగం పట్ల అత్యంత సానుకూలంగా చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రస్తుతం పురోగమన దిశలో ఉన్నామన్నారు. నారెడ్కో సెంట్రల్ జోన్ ఛైర్మన్ సందీప్ మండవ మాట్లాడుతూ సెప్టెంబరు 19,20,21 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వినియోగదారులకు అమ్మకం దారులు ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాయన్నారు. అర్హతలు ఉన్న వారికి బ్యాంకులు సైతం తక్షణ రుణ మంజూరు పత్రాలు అందచేస్తాయని వివరించారు. సిఆర్ డిఏ సైతం ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి అయా లేఅవుట్ లు, అపార్ట్ మెంట్ లకు సంబంధించిన వాస్తవ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతుందన్నారు. రానున్న రోజుల్లో అమరావతి ప్రాంతంలో ధరలు పెరిగే అవకాశం ఉందని, ప్రస్తుతమే పెట్టుబడులకు అనువైన సమయమన్నారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి మాట్లాడుతూ ఎ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించే స్థిరాస్తి ఉత్సవాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రారంభించనున్నారన్నారు. అరవైకి పైగా ప్రదర్శన సంస్థలు తమ ఉత్పత్తులను ప్రజలకు వివరిస్తాయన్నారు. రాష్ట్ర కోశాధికారి చావా రమేష్ మాట్లాడుతూ సాధారణ రిజిస్ట్రేషన్ తో ప్రతి ఒక్కరికీ ఉచిత ప్రవేశం కల్పించామని, ప్రాపర్టీ ఫెస్టివల్ వద్ద తక్షణ రిజిస్ట్రేషన్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని వివరించారు. సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్థిరాస్తి రంగాన్ని బలోపేతం చేయటం వల్లే ప్రస్తుతం విభిన్న ప్రాజెక్టులు వినియోగదారులకు అందుబాటుకి వచ్చాయన్నారు. సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ మాట్లాడుతూ అమరావతి నిర్మాణం వేగవంతమైన తరుణంలో అందరి దృష్టి ఇక్కడే ఉందన్నారు. కార్యక్రమంలో సిఆర్డిఏ ప్రతినిధులు , సీతారామయ్య, వాసిరెడ్డి వంశీ, పివి కృష్ణ, కోడే జగన్, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం దసరా సమయంలో నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ ను ప్రజలలోకి తీసుకువెళ్లేలా నారెడ్కో వేదిక ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం నిర్ణయించింది.

## సి.ఎం. దళితులకు, బలహీన వర్గాల కు క్షమాపణలు చెప్పిన తరువాత జిల్లా కు రండి!

- రాష్టంలో ఎస్సీ, బీసీ ప్రజాప్రతినిధులు మాత్రమే అవినీతికి పాల్పడుతున్నారా..?
- రాష్ట్రములో 175 నియోజకవర్గాలలోను టూ మెన్ కమీటీ ల సభ్యులు ఉన్నారా...? లేదు ఒక శింగనమల నియోజకవర్గం లోనే నా...?
- అవినీతి ఒక శింగనమల లోనే నా..?, కుప్పం లో లేదా..? మంగళగిరి లో లేదా..? పులివెందులలో లేదా..?
- వీటికి బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి డా. పోతుల నాగరాజు డిమాండ్.




**అనంతపురం,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** అవినీతి రాజకీయాల గురించి కేవలం రాష్ట్రము లో ఒక శింగనమల నియోజకవర్గం లోనే జరుగుతుందనే ఒక బ్యాడ్ ప్రచారంను ఒక దళిత ఆడబిడ్డ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న చోట ఇద్దరు అగ్రకులాల వ్యక్తులను టూ మెన్ కమిటి పేరుతో వేయటం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయటమేనని రిజర్వేషన్ల ప్రత్యక్ష సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వారి పార్టీ నాయకులు తయారు చేసిన వ్యవస్థ లో వారు చేస్తున్న తప్పుడు ప్రచారంకు ఒక ఆడబిడ్డ ను బలి చేస్తారా..? ఇదేనా మీ నీతి, ఇదేనా మీరు దళిత మహిళలకు ఇచ్చే గౌరవమని ప్రశ్నించారు. ఇక్కడ మాత్రమే అవినీతి జరుగుతుందా? మిగతా 174 నియోజకవర్గం ఎమ్మెల్యేలు నీతి వంతులని మీరు భావిస్తున్నారా..? లేదా అనంతపురం ఎంపి మాత్రమే అవినీతి చేస్తున్నారా.?, మిగతా 24 మంది పార్లమెంట్ సభ్యులు నిజాయితీ పరులు అని మీరు భావిస్తున్నారా..? లేదు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న MLA లు మంత్రులు, MLC లు ఎలాంటి అవినీతి చేయడం లేదు, ఒక శింగనమల ఎమ్మెల్యే, అనంతపురం ఎంపీ లు మాత్రమే అవినీతి చేస్తున్నట్లు పత్రిక లలోను, మీ చెప్పు చేతల్లో ఉన్న మీడియా లోను ఒక కుట్ర పూరిత ప్రకటనలు కొద్దీ మంది వ్యక్తులు చేయిస్తూ ఉన్న రాజకీయ కుట్ర అని నాగరాజు పేర్కొన్నారు.వారి కుట్రకు దళిత, బలహీన వర్గంకు చెందిన ప్రజాప్రతినిధులు బలి కావాలా..? అన్నారు.నిజంగా మీరు అవినీతిని ప్రక్షాళన చేయాలనే చిత్త శుద్ధి మీకు ఉంటే, ఒక్క అనంతపురం ఉమ్మడి జిల్లా లో మీ పార్టీ ప్రజాప్రతినిధులు మద్యం వ్యాపారం లో, అధికారులు పోస్ట్ ల విషయంలో, ఇసుక మాఫియా లో, గ్రానెట్ అక్రమ వ్యాపారం లో, ప్రభుత్వం భూముల అక్రమంగా ఆక్రమించడములో, పరిశ్రమల యాజమాన్యం తో వసూలు, లే అవుట్ లలో వసూళ్లు, కొత్త నిర్మాణం అనుమతులలో వసూళ్లు, ఇలా చెప్పుకుంటూ పొతే అవినీతి చేయని, అవినీతి కి పాల్పడని ప్రజాప్రతినిధులు మీ పార్టీ లో ఎంత మంది ఉన్నారో సమాధానం చెప్పండనీ ముఖ్యమంత్రికి నాగరాజు సవాల్ విసిరారు.ఇక్కడ కేవలం తమ ఆధిపత్యం కోసం పార్టీ పరువు ను తీస్తున్నారన్నారు., దళిత ఆడబిడ్డ ను అవమానాలకు గురి చేస్తున్నారు ఆలాంటి వారికీ ఎందుకు ఇంత బాధ్యత మీరు ఇచ్చారు? ఇదేనా మీకు దళిత ప్రజాప్రతినిధుల మీద ఉన్న గౌరవం, ఇదేనా ఒక ఆడబిడ్డ మీద ఉన్న గౌరవం.. సమాధానం చెప్పాలన్నారు, అక్కడ ఉన్న టూ మెన్ కమీటి ని వెంటనే రద్దు చేయాలని, అక్కడ నియోజకవర్గం లో పూర్తి స్వేచ్చను ను ఎమ్మెల్యేకి ఇవ్వాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్.పి.ఎస్.) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు ముఖ్యమంత్రి ని డిమాండ్ చేస్తున్నారు.

## నాలాది జోజయ్య మాస్టారి కి గురుబ్రహ్మ పురస్కారం...



**విజయవాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ టీచర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ హోటల్ ఐలా పురంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి అధినేత పి.వి.ఎన్, మాధవ్ విచ్చేసి కృష్ణా జిల్లాలో పెనమలూరు మండలం జిల్లా పరిషత్ యనమలకుదురు నందు సైన్సు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న నాలాది జోజయ్య మాస్టారి కి గురుబ్రహ్మ పురస్కారం అంద జేశారు. భారతీయ జనతా పార్టీ టీచర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవాడ గాంధీ నగర్ హోటల్ ఐలాపురంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి అధినేత పివిఎన్ మాధవ్ విచ్చేసి కృష్ణా జిల్లాలో పెనమలూరు మండలం జిల్లా పరిషత్ యనమలకుదురు నందు సైన్సు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న నాలాది జోజయ్య కి గురు బ్రహ్మ పురస్కారం అంద చేసి అభినందించారు. గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యా రంగానికి విశిష్టమైన సేవలు అందిస్తూ డెమొక్రటిక్ పి.ఆర్.టి యు, రాష్ట్ర కార్యదర్శిగా బహు ముఖ సేవలు అందించిన జోజయ్య గురు బ్రహ్మ అవార్డు పొందడం అభినందనీయమనీ పలువురు ఉపాధ్యాయులు అభినందిచారు. ఈ కార్యక్రమం లో విశిష్ఠ అతిథిగా విచ్చేసిన డి.పి.ఆర్.టి.యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా డి శ్రీను మాట్లాడుతూ జోజయ్య సేవా భావం తో గల ఉపాధ్యాయులని ఒరిస్సా లోని తెలుగు విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.టీచర్ సెల్ కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు ఇటువంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా విచ్చేసిన డి పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా డి శ్రీను మాట్లాడుతూ జోజయ్య సేవా భావం తో గల ఉపాధ్యాయులని ఒరిస్సా లోని తెలుగు విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు..టీచర్ సెల్ కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు ఇటువంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు..

## రైతు పోరు బాట పోస్టర్ ఆవిష్కరణ



**తిరువూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** తిరువూరు వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 9వ తేదీన జరగనున్న అన్నదాతపోరు కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా నందిగామ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాలను అందజేస్తామనీ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాన్ని ఎండగడతామని చెప్పారు.వైసీపీ ప్రభుత్వంలో యూరియా, విత్తనాలను ఆర్బికే, సొసైటీల ద్వారాఅందించారు.రైతులు క్యూలైన్ లో నిలబడి సొమ్మసిల్లి పడిపోయే పరిస్థితులను కూటమి ప్రభుత్వం తెచ్చింది.రైతులు క్యూలైన్లో నిల్చుంటే తప్పేంటంటూ అన్నదాతను అవమానించేలా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు.270కు విక్రయించాల్సిన ఏరియా వస్తాను 300 ఒక పైగా అమ్ముతూ రైతు ధనాన్ని బ్లాక్ మార్కెట్లో 250,300 కోట్లు లూటీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.కూటమి ప్రభుత్వం పాలన పరమైన అన్ని విషయాల్లో విఫలమైంది. వరదలతో పంట నష్టపోతే ఆదుకునే పరిస్థితి లేదు. కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారు.

## అన్నదాన కార్యక్రమం



**తిరువూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** తిరువూరు గణేష్ నవరాత్రులు సందర్భంగా శాంతినగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం నందు నిత్యము విశిష్ట పూజలు అందుకుంటున్న గణనాథుడు శాంతినగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన జయ కృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు ఎండి జనరల్ ఫిజిషియన్

## కాకినాడ నగరంలో విగ్రహాల పేరుతో ఉద్రిక్తతలు తగదు

- పాలకవర్గం లేనప్పుడు అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాలి
- సిపిఎం నగర కమిటీ డిమాండ్

**కాకినాడ, సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో విగ్రహాల పేరుతో ఉద్రిక్తతలు తగదని, నగర పాలక సంస్థ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శారదాదేవి ఆలయ సమీపంలో కూడలి లో జరుగుతున్న నిర్మాణం వద్ద శనివారం ఏర్పడిన ఉద్రిక్తత పరిస్థితి కాకినాడ నగర ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. ప్రస్తుతం నగర పాలక సంస్థ పాలకవర్గం లేదు కాబట్టి నగర పాలక సంస్థ అధికారులు అఖిల పక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వారు ప్రత్యేక అధికారిగా సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు, ఎంపి ఎక్స్ అఫీషియో సభ్యులు గా తీర్మానాలు చేయవచ్చన్నారు. విగ్రహాల పేరుతో ఉద్రిక్తతలు శాంతి భద్రతలకు భంగం కలిగించడమే కాకుండా సామాజిక బేధాభిప్రాయాలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. పెన్షనర్స్ ప్యారడైజ్ గా పేరుగాంచిన కాకినాడ నగరం ప్రజాస్వామిక భావాలకు, ఆలోచనలకు నిలయంగా ఉందన్నారు. నగరంలో ఉద్రిక్తత పరిస్థితి తలెత్తకుండా నగర పాలక సంస్థ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం కోరుతుందని వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈ నెల 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**జి.కొండూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 12 వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ శనివారం ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## జై జై గణేశా బై బై వినాయక





**విస్సన్నపేట,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కేఎస్ఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు గణేష్ నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా గణేశు లడ్డును 60 వేల రూపాయలకు రైస్ మిల్లర్స్ మరియు పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేలంలో పడగా కుక్కడపు శ్రీనివాసరావు, చిట్లూరి మంగళాద్రి తదితరులు లడ్డు ప్రసాదంను అందుకున్నారు . అనంతరం నవదుర్గల బేతాళ ప్రదర్శన తో తీన్మార్ డప్పు చప్పుల మధ్య నైనానందకారంగా సాయం సంధ్య వేళ ఆహ్లాదకరంగా నభూతో న భవిష్యతి అన్న చందంగా జరిగిన ఊరేగింపులో వేలాది మంది గణనాథుని నిమజ్జనం కార్యక్రమానికి తరలి వెళ్లారు . గడపగడపకు ఆర్యవైశ్య ఆడపడుచు పూజలు జరిపారు.

## ఉత్సాహానికి, ఉజ్వల సంప్రదాయానికి ప్రతీక వినాయక నవరాత్రి వేడుకలు

● బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 6, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 132 – జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో వివేకానంద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన వినాయక శోభాయాత్రకు శనివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఏకదంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరాలను సిద్ధింప చేసే వరసిద్ధి వినాయక నవరాత్రి వేడుకలు ఉత్సాహానికి, ఉజ్వల సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో లడ్డూను గెలుచుకున్న కాలే గణేష్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేష్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కోర్ట్ లో సెప్టెంబర్ 13 వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. 1.యాక్సిడెంట్ కేసులు 2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ ఫండ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు 15. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

తెలంగాణ సుభిక్షంగా ఉండాలి

## బి.ఆర్.ఎస్. అధికారం లోకి రావాలి.

తిరుమల వెంకన్న స్వామికి బిఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వినతి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 6 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి యువనేత,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.శ్రీవారిని ఉదయం ప్రత్యేకంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.కుటుంబంతో కలిసి తిరుమల వెళ్లిన ఆయన శ్రీవారిని తెలంగాణ సుబీక్షంగా ఉండాలని కోరుకున్నట్లుగా వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,వరుణుడు శాంతించేలా చూడాలని వేడుకున్నట్లుగా తెలిపారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ఇలాంటి ఎన్నో సంక్షోభాలను చూసిందని వెల్లడించారు.త్వరలోనే మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రగతిని చూశామని,రానున్న రోజుల్లో భారాసను అధికారంలోకి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అధినేత కేసీఆర్ నాయకత్వంలో,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డైరెక్షన్ లో కార్యకర్తలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలో భాగంగా జరుగుతున్నట్లుగా అభిప్రాయపడ్డారు.త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

## బజరంగ్దళ్ గణపతి మండపం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో అన్నప్రసాద కార్యక్రమం...





**కూకట్ పల్లి,సెప్టెంబర్6 (వార్తాప్రభ):**శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి లోని టీమ్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరస్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులైనారు. అనంతరం రాజేశ్వరరావు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ భక్తులందరికి ప్రసాదం రూపంలో అన్నదానాన్ని అందించడం ఎంతో పుణ్యఫలప్రదమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సాత్విక వాతావరణాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా

● శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 6 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ లో వాటర్ హెడ్ ఆఫ్ ఇండియా సంస్థ వారి సౌజన్యం తో రూ. 2 లక్షల 15 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వాటర్ హెడ్ ఆఫ్ ఇండియా సంస్థ వారి సౌజన్యం తో రూ. 2 లక్షల 15 వేల రూపాయలతో నూతనంగా వాటర్ ట్యాంక్ ను నిర్మించడం చాలా అభినందించదగ్గ విషయం అని వారి సేవలు అమోఘం అని ,పేదలు నివసించే కాలనీలలో సామాజిక దృక్పథంతో సమాజ సేవ కై వారు చేస్తున్న సేవలు చాలా గొప్పవి అని పిఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు.ఇక్కడి కాలనీ ప్రజలకు వాటర్ ట్యాంక్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా సమాజ హితం ప్రతి ఒక్కరు సామాజిక సేవలు చేయాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే నా ధ్యేయం అని,కాలనీ వాసులకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని,పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని,అదేవిధంగాసంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తారకరామ యూత్ అసోసియేషన్ వినాయక నిమజ్జన మహోత్సవం







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 06 (వార్తాప్రభ) :** గణేష్ ఉత్సవ కమిటీ (తారకరామ యూత్ అసోసియేషన్) ఆధ్వర్యంలో భగత్ సింగ్ మార్గ్‌లో గల్లీలో 11 అడుగుల భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. భక్తిశ్రద్ధలతో 11 రోజులపాటు దూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిరోజూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఆటలు ప్రజలను అలరించాయి. 9వ రోజు గురువారం అన్నప్రసాద వితరణ, 11వ రోజు శనివారం వినాయక నిమజ్జన సందర్భంగా ఆటాపాటలతో ఉత్సవం ఘనంగా కొనసాగింది. కోలాటం, ఉట్టికొట్టడం వంటి ఆటలలో చిన్నా పెద్దా తేడా లేకుండా పాల్గొని ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. తరువాత కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట జరిగింది. ఇందులో భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. స్వామివారి శోభాయాత్ర కన్నులపండుగగా సాగింది. మేళా తాళాలతో గణేష్ మహారాజ్ కీ జై నినాదాల మధ్య, నృత్యాలతో అలరించగా, "వెళ్ళిరా గణేశా %-% మళ్ళొచ్చే ఏడుకు మళ్ళిరా గణేశా" అంటూ భక్తులు ఉత్సాహంగా నినాదాలు చేశారు. అనంతరం ఊరేగింపుగా స్వామివారిని గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జనం చేశారు. ఈ మహోత్సవంలో కమిటీ సభ్యులు సయ్యద్ రషీద్ భాయ్ ,ఆలేటి నర్సింగ్ రావు , మహమ్మద్ రషీద్ అలీ, మదనాల మధుసూదన్, అమృత్, హరికృష్ణ, వెంకటేష్, నామమోహన్, కిరణ్ కుమార్,నవీన్ చారి, హరి ప్రసాద్, సుజిత్, సందీప్,మధు రిషి, సాయికిరణ్, ఓంప్రకాష్, సురేష్, మనోజ్, రాకేష్, వెంకటేశ్వర్లు, సృజన్, రాజు, రాధాకృష్ణ ,యాదగిరి, కరీం, విజయ్, స్థానికులు, భక్తులు పాల్గొని గణేశుని ఆశీర్వాదాలు అందుకున్నారు.

## టి.డి.పి.నేత తాళ్ల వెంకటేష్ జన్మదిన సందర్భంగా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ




**పాయికాపురం సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాయకరావుపేట నియోజకవర్గం లో అల్లు తాసు ఆధ్వర్యంలో టిడిపి నేత, సేవాతత్పురులు తాళ్ళ వెంకటేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొన్ని తాళ్ల వెంకటేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొడ్డిచర్ల సర్పంచ్ అల్లు రమణ, హాస్పిటల్ యాజమాన్యం, ఈగల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ,రాజు,అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొన్నారు.

రాంపల్లి చెరువు వద్ద వినాయకుని నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన...

## నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర, నాగారం, సెప్టెంబర్ 06:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చెరువు వద్ద వినాయకుని నిమజ్జనం ఏర్పాటు పనులను పరిశీలించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ పరిగి మైపాల్ రెడ్డి చెరువు దగ్గరకు వెళ్లేందుకు బయటకు వచ్చేందుకు రోడ్లను మున్సిపల్ డి ఈ సంతోష్ కి చూయించి వచ్చే సంవత్సరం వినాయకుడి నిమర్జనం కల్లా రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించడం జరిగింది. దానికి డిఈ సంతోష్ సానుకూలంగా స్పందించి చెరువు నుంచి బయటకు వెళ్లే దారిలో మట్టి పోయించి రోడ్డు పనులు పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు రామ్గోన్ శ్రీనివాస్ గౌడ, మామిడాల సతీష్, కోటేశ్వరరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## మోడీ చిత్రపటానికి పాలభిషేకం.



**కూకట్ పల్లి, సెప్టెంబర్6(వార్తాప్రభ)**ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ లో సంస్కరణ చేపట్టి దేశ ప్రజలకు గొప్ప కానుక అందించారని కూకట్ పల్లి పార్ట్ వన్ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ అన్నారు.నిత్యావసర సరుకులు ఆహార పదార్థాల పైన పన్ను 18% 12% 5% 0% మేరా భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించింది కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ అత్యధిక జన యోజన సిద్ధాంతాలకు అనుకూలంగా పనిచేస్తున రానీ అన్నారు.బిజెపి పార్టీ కూకట్ పల్లి పార్ట్ వన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, సంపత్,కవిత, ప్రశాంత్, బిజెపి సీనియర్ నాయకులు రాజు రెడ్డి,పర్వతాలు యాదవ్,రజిని,మురళి కృష్ణ,రవి యాదవ్,సంధ్య, అరుణ, మహేందర్,సుధాకర్,కుమార్, కిషోర్,సురేష్,మహేష్,రాజ్, తదితరులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న వీర మహాలక్ష్మి కి ఆర్థిక సహాయం చేసిన ఎన్ఆర్ఐ మహారాణా



**కూకట్ పల్లి, సెప్టెంబర్6(వార్తాప్రభ):**జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అట్లాంటా తాజ్ చెందిన "ఎన్ఆర్ఐ జనసైనికుడు" యడవల్లి మహారాణా తమ కుటుంబ సభ్యుల రేవు సునీల్ కుమార్,యడవల్లి మౌళిమ,రేవు ఆర్క ద్వారా క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న "జన సేన వీర మహిళ" బొండాడ మహాలక్ష్మి కి చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి వీర మహిళా కోఆర్డినేటర్ నాయకురాలు అల్లం శెట్టి భాగ్యలక్ష్మి,కొల్లా శంకర్,అంజి , శేర్లింగంపల్లి వీర మహిళ నాయకురాలు ద్రాక్షాయిని, జూబ్లీహిల్స్ జనసేన నాయకుడు బండి కల్ల శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**నిజాంపేట్ సెప్టెంబర్ 6, (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని 3వ డివిజన్ లో "శిల్పా ప్యారడైజ్ పార్క్" నందు నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల కార్యక్రమానికి శనివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్య, విజయం, సంపద ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటరర్ లు రాఘవేంద్ర రావు, రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత, నాయకులు సంబశివా రెడ్డి, స్వామి,ముత్యాలు, దివాకర్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి,మేకల మధుసూదన్ సంక్షేమ సంఘం నాయకులు ఏవీ.రెడ్డి, యాదగిరి గౌడ్, ప్రదీప్ రెడ్డి, నాగార్జున రెడ్డి, లలితా రెడ్డి, శ్రీకృష్ణ, అంజలి, శివా రెడ్డి, మహేష్ రెడ్డి, రుక్మానంద రెడ్డి, సతీష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వ విప్ స్వాగతం

**వేములవాడ, సెప్టెంబర్ 06: (వార్తాప్రభ)** వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వేములవాడకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ కి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తేనేటి విందులో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జనసేనకు భారీ లోటు అదే... వ్యూహం రెడీ ?

ఏపీలో మూడవ రాజకీయ పార్టీగా ఆవిర్భవించిన జనసేన నెమ్మదిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది. పాతికేళ్ళ పాటు రాజకీయాల్లో ఉంటాను అని 2014లో ప్రకటించి మరీ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన వారు పవన్ కళ్యాణ్. అందుకు తగినట్లుగానే తొలి ఎన్నికల్లో పోటీ చేయలేదు. బీజేపీకి టీడీపీకి మద్దతు ఇచ్చారు. ఇక 2019 ఎన్నికల్లో పోటీ చేశారు, అయితే తాను పోటీ చేసిన రెండు సీట్లలో ఓటమి చవి చూసారు. ఇక 2024లో టీడీపీ బీజేపీలతో కలసి భారీ పొత్తునే కుదిర్చారు. అలా ఏపీ రాజకీయాలను మలుపు తిప్పేలా అద్భుతమైన ఫలితాలను సాధించారు. ఇక ఏపీలో కూటమి ప్రభుత్వంలో జనసేన కీలక పాత్ర పోషిస్తోంది. ఉప ముఖ్యమంత్రి వంటి పదవిని పవన్ అందుకున్నారు. చంద్రబాబు తరువాత స్థానంలో ఆయన ఉన్నారు. రాజకీయంగా ఈ అవకాశాన్ని జనసేన వాడుకుంటోంది. అయితే అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు కావస్తున్నా జనసేన ఇంకా గట్టిగా తన ప్రభావం చూపించలేకపోతోంది. విస్తరించాల్సిన తీరులో ముందుకు సాగడం లేదు అన్నది ఉంది అంతే కాదు జనసేన మీద విమర్శలు వస్తే గట్టిగా రియాక్ట్ అయి మరోసారి వాటిని రిపీట్ చేయనీయకుండా లాజిక్ తో దెబ్బకొట్టి అవతల పెట్టే వారు లేకుండా పోయారు అన్నది ఉంది. ఇదే జనసేనకు అతి పెద్ద కొరత లోటు అని అంటున్నారు. జనసేన పార్టీ వాయిస్ వినిపించాలి అన్నా లేక ప్రభుత్వం లో ఉంటూ తాము చేస్తున్నది ఎప్పటికపుడు జనాలకు చేరువ చేసే వారు కావాలీ అంటే తప్పకుండా అధికార ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు. వైసీపీ చేస్తున్న విమర్శలను ధీటుగా ఎదుర్కొని జవాబు చెప్పేవారు కావాల్సి ఉంది. అంతే కాదు టీవీ డిబేట్ లో సమర్థంగా పార్టీ ఫిలాసఫీని ముందు పెట్టి ప్రత్యర్థుల నోర్లు మూయించే వారు కూడా అవసరం ఉంది అంటున్నారు. ఇక తాజాగా విశాఖ వేదికగా మూడు రోజుల పాటు జనసేన నిర్వహించిన పార్టీ సమావేశాలలో ఇదే అంశం మీద చర్చ సాగింది అని అంటున్నారు. జనసేనకు సమర్థులు అయిన అధికార ప్రతినిధులు ఉంటే పార్టీ ప్రభుత్వం మీద వచ్చే విమర్శలను తిప్పికొడతారు అని అభిప్రాయం అయితే వ్యక్తం అయింది అని అంటున్నారు. దీని మీద కూడా అధినాయకత్వం అందరి అభిప్రాయాలను తీసుకుందని అంటున్నారు. ఇక జనసేన ప్రకటించిన త్రిశూల్ వ్యూహం అదే అని అంటున్నారు. ఈ వ్యూహంలో భాగంగా ముగ్గురు రాష్ట్ర స్థాయి అధికార ప్రతినిధులను వీలైనంత తొందరలో నియమిస్తారు అని అంటున్నారు. వీరి ద్వారా పార్టీని ప్రభుత్వాన్ని బలంగా మరింత పెద్ద ఎత్తున జనంలోకి తీసుకుని వెళ్తారు అని అంటున్నారు. వైసీపీ వంటి పార్టీలు చేసే విమర్శలకు బలంగా జవాబు చెప్పాల్సిన అవసరం గురించిన జనసేన అధినాయకత్వం ఈ విధంగా పార్టీలో చర్యలు తీసుకోనుందని అంటున్నారు. చూడాలి మరి ఆ నియామకాలు ఎపుడు జరుగుతాయో.

## మాజి మంత్రి వెలంపల్లిని కలిసిన ఎన్టీఆర్ జిల్లా వైసిపి మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ మెహబూబ్ మాబు

### షేక్ మెహబూబ్ మాబు ని సన్మానించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయం లో శనివారం ఇటీవల నూతనంగా ఎన్టీఆర్ జిల్లా వైసిపి మైనారిటీ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన 34వ డివిజన్ కు చెందిన షేక్ మెహబూబ్ మాబు మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు షేక్ మెహబూబ్ మాబు ని శాలువాతో సన్మానించారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ సూచన చేశారు. కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్యశీల తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 9న వేలంపాట

**మైలవరం సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాలను 2025 సెప్టెంబర్ 9వ తేదీన బహిరంగ వేలంపాట పెడుతున్నట్లు ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ శనివారం ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ వారి ఆదేశాల మేరకు మోటర్ వాహనముల తనిఖీ అధికారి(ఎంవిఐ) ఆధ్వర్యంలో అప్సెట్ ప్రైస్ నిర్ణయించి వేలం పాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మైలవరం ఎక్సైజ్ స్టేషన్ లోని 4 వాహనాలకు వేలం వేయనున్నట్లు సిఐ తెలిపారు. ఆసక్తి గల వారు ఇతర వివరముల కొరకు ఆయా స్థానిక సంప్రదించాలని కోరారు. సదరు వేలంపాట ఏ కారణం చేతనైనను, మధ్యలో ఆపుటకు వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు వేలం వేయు అధికారికి పూర్తి హక్కులు ఉన్నాయని తెలిపారు.

## ఊతకర్ర సహకారి



ఊతకర్ర ఉపయోగము
వృద్ధులకే తెలుసులే!
వారి అవసాన దశలో
అవసరమే ఉందిలే!
మనము కూడా ఊతకర్ర
పెద్దలకు కావాలోయ్!
చూడు చూడు దుడ్డు కర్ర
కాపరులకు మేలోనోయ్!
ఊతమే ఇస్తుందోయ్!
తోడుగా నడుస్తుందోయ్!
పెద్దోళ్లకు ఊతకర్ర
మిత్రునిగా ఉంటుందోయ్!
ఊతకర్ర సహకారి
తిరుగులేని ఉపకారి
దివ్యాంగుల పాలిటదే
నడిపించే నేస్తమదే

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## రూ 1 లక్షా 25 వేలు పలికిన శ్రీ పార్వతీ పుత్ర ఫ్రెండ్స్ సర్కిల్ బొజ్జ గణపయ్య చేతిలో లడ్డు

### వేలంలో లడ్డుని దక్కించుకున్న జనసేన పార్టీఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్గనేటర్ సమ్మెట రాజా నాయుడు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, క్రాంబ్వే రోడ్డులో పార్వతీపుత్ర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మండపంలో గణనాథుడి అలంకారాలు భక్తులను ఆకట్టుకోగా, భక్తుల సందడితో పరిసరాలు పండుగ వాతావరణంలో తళుక్కుమన్నాయి. ఉత్సవాల్లో భాగంగా జరిగిన లడ్డూ వేలం పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లడ్డూ రూ.1,25,000కు జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సమ్మెట రాజా నాయుడు సొంతం చేసుకోవడం విశేషం. అనంతరం భక్తులు గణపతిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక ప్రజల సహకారంతో నిర్వహించిన అన్నదానంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతి ఏటా ప్రజల సహకారంతో వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని జనసేన నాయకులు సమ్మెట రాజా నాయుడు తెలిపారు. అలాగే గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, స్నేహభావం పెరుగుతాయని, భక్తి పూర్వకతతో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. గణేశ నవరాత్రి ఉత్సవాలు సంప్రదాయాన్ని కాపాడటమే కాకుండా, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని రాజా నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు అఖిల్, గోవర్ధన్, ప్రవీణ్, బాల, వెంకీ, బద్రి తదితరులు పాల్గొని ఉత్సవ వేడుకలకు అందం చేకూర్చారు. భక్తుల భారీ తరలి రావడంతో మండపం పండుగ శోభతో కళకళలాడాయి.

## షా జహూర్ ముసాఫిర్ ఖానా ప్రైవేటీకరణకు చెయ్యొద్దు

### ఎన్టీఆర్ జిల్లా వైసిపి మైనారిటీ విభాగ నాయకులు



**విజయవాడ పశ్చిమసెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ మస్తాన్, రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి షేక్ బాజీ బాబా శనివారం మాజీ మంత్రి వెలంపల్లి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముసాపిర్ ఖానా ప్రైవేటీకరణను వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా మస్తాన్, బాజీ బాబాలు మాట్లాడుతూ పంజా సెంటర్ వద్ద గల షా జహూర్ ముసాఫిర్ ఖానా దశాబ్దాల క్రితం పేద ముస్లిం ప్రజల విడిది కోసం షా జహూర్ ఏర్పాటు చేసారని, తదనంతరం దాని వక్ఫ్ బోర్డు నియమించిన కమిటీ ద్వారా నడిచేదని దాని ద్వారా వచ్చే ఆదాయంలో 7 శాతం పన్ను మినహాయించి మిగిలిన 93 శాతం పేద ముస్లింలకు పెన్షన్లు, విద్యార్థులకు స్కాలర్షిప్లను, వైద్యం కోసం ఆర్థిక సహాయం తదితర సంక్షేమం కార్యక్రమాలు నిర్వహించేవారనున్నారు. తరతరాలు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇదే సంప్రదాయంగా కొనసాగుతూ వచ్చిందని కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లీజు పేరుతొ ప్రయివేటీకరణ చేయడానికి షాజహూర్ ముసాఫిర్ ఖానా టెండర్ల నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు షా జహూర్ ముసాఫిర్ ఖానా ఎదుట వైసిపి ఆధ్వర్యంలో ముస్లిం నాయకులతో కలిసి ధర్నా చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అనంతర వక్ఫ్ బోర్డు సిఈవో ని కలిసి ముసాఫిర్ ఖానా ను ప్రైవేటీకరణ చేయకూడదని మెమోరాండం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఆఘమేఘాల మీద నిరసన వ్యక్త చేసి మెమొరాండం ఇచ్చిన 24 గంటలలోనే ముసాఫిర్ ఖానా కమిటీ విడుదల చేశారన్నారు. ఆ కమిటీ అభివృద్ధి కమిటీ నా ? మేనేజ్మెంట్ కమిటీనా ? సూపర్వైజర్ కమిటీనా అన్ని ప్రశ్నించారు. లీజు పేరుతొ ప్రైవేటీకరణ చేయడం కోసం పిలిచినా టెండర్లను వెంటనే ఆపాలని లేదంటే వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ముస్లింలందరితో కలిసి తీవ్ర ఉద్యమాలు చేస్తామని కూటమి ప్రభుత్వం మెడలు వచ్చి షా జహూర్ ముసాఫిర్ ఖానాను కాపాడుకుంటామని హెచ్చరించారు. ఒక ముస్లిం గా టెండర్ల పిలుస్తూ ప్రకటన విడుదల చేయగానే వైసిపి ఆధ్వర్యంలో ముస్లింలతో కలిసి ముసాఫిర్ ఖానా ఎదుట నిరసన వ్యక్తం చేస్తే కూటమి మైనారిటీ నేతలు తాము ముస్లిం అని మరిచిపోయి బ్లేడ్ బ్యాచ్ అన్ని గంజాయి బ్యాచ్ అన్ని అవహేళన చేస్తూ మాట్లాడం ముస్లింలను అవమానించడమన్నారు. కూటమి నేతలు మైనారిత్యాలకు చేసిందేమి లేదన్నారు. కూటమి నేతలకు అవగాహనా లేక ముసాఫిర్ ఖాన తెలుగు దేశం హయాంలో నిర్మించామని మాట్లాడుతున్నారని 2014 లో ముసాఫిర్ ఖాన కి శాంక్షన్ అయిన నిధులను తెలుగు దేశం నేతలు దండుకొని నిధులు దుర్వినియోగం చేసారని ఎక్కడ పనులు అక్కడ వదిలేశారన్నారు. జగన్ మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ముసాఫిర్ ఖానా పై ప్రత్యేక దృష్టి సారించి మధ్యలోనే ఆగిపోయిన ముసాఫిర్ ఖానా నిర్మాణాన్ని పూర్తి చేసి జగన్ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన సంవత్సరం ఎనిమిది నెలలు పూర్తి అయిన ముసాఫిర్ ఖన కమిటీ వేయలేదని మేము ప్రశ్నించగానే హుటాహుటిన తమ కార్యకర్తలతో కమిటీ కూర్పు చేసి నియమించారన్నారు. కమిటీని నియమించిన తరువాత ప్రైవేటీకరణ చేయడమేంటని ప్రశ్నించారు. పేద ప్రజలకు చెందిన వక్ఫ్ ఆస్తులను దోచేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వక్ఫ్ సవరణ చట్టం తెచ్చినప్పుడు కూటమి నేతలందరూ ఏమైపోయారని ప్రశ్నించారు, ఒక్కరు కూడా దాని గురించి స్పందించలేదని దానికి మద్దత్తు తెలిపారని, జగన్ మోహన్ రెడ్డి దానికి వెతిరేకంగా ఓటు వేశారని గుర్తుచేసారు. అప్పుడు స్పందించని మైనారిటీ కూటమి నేతలు నేడు మేము ముసాఫిర్ ఖానా ప్రైవేటీకరణను ఆడుకుంటుంటే అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు అలవాటుపడిందని, ప్రజల ఆస్తులను ప్రైవేటీకరణ చేసి డబ్బులు దండుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ముసాఫిర్ ఖన ప్రైవేటీకరణలో తమ తీరును మార్చుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ముస్లింలతో కలిసి ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనారిటీ సహాయ కార్యదర్శి నజీర్, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు సయ్యద్ అతీక్, జిల్లా మైనారిటీ కార్యదర్శులు మహ్మద్ గౌస్, మొహసిన్ పాషా, షేక్ నజీర్, జిల్లా మైనారిటీ కార్యవర్గ సభ్యులు కరీముల్లా, ఈసుబ్, నజీర్ మరియు సల్మా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలక వర్గం ఆలయాభివృద్ధికి కృషి చేయాలి

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున దేవస్థానం నూతన పాలక వర్గం ప్రమాణా స్వీకారం
- పిల్లా సుదర్శన్ రావు ఆలయ కమిటీ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం
- కమిటీ ఛైర్మన్ తో పాటు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున దేవస్థానం (బుద్ధవారి గుడి) అభివృద్ధి నూతన కమిటీ కృషి చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ వసంత మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం (బుద్ధ వారి శివాలయం) ఆలయ ఛైర్మన్ గా పిల్లా సుదర్శన రావు గారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం శనివారం ఆ ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కి నూతన కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణ లతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున దేవస్థానం కమిటీ ఛైర్మన్ గా నియమితులైన పిల్లా సుదర్శన్ తో పాటు కమిటీ సభ్యులు నందే విజయలక్ష్మి , దుర్గి భార్గవి శ్రీ దుర్గా, గండికోట పుష్పవతి, చింతాడ ఫల్గుణ్ కుమార్, ఉప్పాడి రాము, పలివేల బుజ్జి ఆనంద్ , పూనూరి గంగాధర్ రావు, సిహెచ్ చంద్రశేఖర్ గారు ధర్మకర్తగా కమిటీ సభ్యులందరితో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ భక్తులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. అలాగే రాబోయే దసరా, పుష్కరాల ఉత్సవాలకు భక్తులకి అన్ని సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ లో దసరా ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వతేదీ వరకు విజయవాడ ఉత్సవ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో మరిన్నీ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఎమ్.ఎస్.బేగ్, ఎలకల నూకాలమ్మ, నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ మరుపిళ్ల తిరుమలేష్, గరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుభాసి కిరణ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫైజాన్, గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పాలా మాధవ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, ముసాఫిర్ ఖానా అధ్యక్షుడు సయ్యద్ సలీమ్, సెక్రటరీ షేక్ అమానుల్లా, డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గరావు, గంగాధర రెడ్డి, బడుగు వెంకన్న, జోగేష్, అమర మురళీ, ఈగల సాంబ, అజీజ్, జాహీద్, చిన్న సుబ్బయ్య, క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు, సీనియర్ నాయకులు గుర్రం కొండ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమ్ విద్యా సంస్థలు అధినేత కి అరుదైన గౌరవం




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ గౌతమ్ విద్యాసంస్థల అధినేత లయన్ ఎన్ సూర్యారావు కి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ టీచర్స్ విభాగము కన్వీనర్ కొల్లి నాగేశ్వరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ చేతుల మీదుగా ఉత్తమ గురుబ్రహ్మ అవార్డుతో గౌరవించారు. ఈ సందర్భంగా శ్రీ గౌతమ్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు మరియు లైన్స్ క్లబ్ స్మైల్ ప్రతినిధులు శనివారం చిట్టినగర్ శ్రీ గౌతమ్ క్యాంపస్లో ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సృజనా చౌదరి ఆఫీస్ కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ సూర్యారావు మంచి వ్యక్తని వన్ టౌన్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యల్లో ఇబ్బందిగా ఉంటే వారిని డ్రోన్ కావాలని కోరగా వెంటనే స్పందించి డ్రోన్ ఇప్పించడం జరిగిందని వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటూ వారికి ఇంకా మంచి అవార్డులు రావాలని కోరుకుంటున్నానన్నారు . ఈ కార్యక్రమంలో నగరాల సీతారామ దేవస్థానం అధ్యక్షులు లింగపల్లి అప్పారావు మాట్లాడుతూ సూర్యారావు చిన్నతనం నుండి తనతో సన్నిహితులని వారు ఇంత గొప్ప అవార్డు తెచ్చుకోవడం మా అదృష్టంగా భావిస్తూ వారికి ఇంకా భవిష్యత్తులో ఇంకా మంచి అవార్డులు రావాలని కోరారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కోశాధికారి బలివడ శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ సూర్యారావు కి గుర్తింపుగా ఈ అవార్డు రావడం చాలా ఆనందదాయకమని వారు కరోన కష్ట కాలంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేసి వన్ టౌన్ ప్రాంతంలో అతి తక్కువ ఫీజులతో విద్యాసంస్థలు నడుపుతూ పేదలకు అందుబాటులో ఉండే గొప్ప వ్యక్తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ తులసి, శ్రీరామ్, మధులత, సునీత, ఉమా, రేష్మ, పూర్ణిమ, దేవకి తదితర టీచర్లు పాల్గొని వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజగిరి సోమేశ్వరరావు, వేముల వెంకట్రావు,బి జోగేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధువారి గుడి కమిటీ ఛైర్మన్ గా పిళ్ళా సుదర్శన్ ప్రమాణస్వీకారం

### నూతన కమిటీని అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్





**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 6: (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలోని శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున దేవస్థానం (బుద్ధువారి గుడి) పాలక మండలి చైర్మన్ గా పిళ్ళా సుదర్శన్ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం దేవాలయం ప్రాంగణంలో జరిగిన ఛైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాద్ మాట్లాడుతూ రానున్న దసరా ఉత్సవాల్లో కమిటీ సభ్యులు చక్కగా పనిచేసి భక్తులకు తగిన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని సూచించారు. కులమతాలకు అతీతంగా విజయవాడ వన్ టౌన్ లో అన్ని పండుగలను అన్ని మతాలవారు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బుద్ధ వెంకన్న, కె.నాగుల్ మీరా, చిట్టి బత్తిన శ్రీనివాసరావు , ఎంఎస్ బేగ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు యలగాల నూకానమ్మ, 37 డివిజన్ అధ్యక్షులు అమరా గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి అడ్డూరి లక్ష్మణ ఈ కమిటీ ప్రమాణ స్వీకారానికి విచ్చేశారు. దేవస్థానం కమిటీ ఛైర్మన్ గా పిళ్ళా సుదర్శన్ రావు, కమిటీ సభ్యులుగా నందే విజయలక్ష్మి , దుర్గి భార్గవి శ్రీ దుర్గా, గండికోట పుష్పవతి, చింతాడ ఫల్గుణ్ కుమార్, ఉప్పాడ రాము, పలివేల బుజ్జి ఆనంద్ , పూనూరి గంగాధర్ రావు, సిహెచ్ చంద్రశేఖర్ ధర్మకర్తలుగా కమిటీ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు.

## ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లపై దాడులు నియంత్రణ చర్యలు చేపట్టండి

### నిందితులను కఠినంగా శిక్షించాలి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జక్కంపూడి కాలనీ లో ఏపీఎస్ఆర్టీసీ విద్యాధరపురం డిపో డ్రైవర్,కండక్టర్ ల పై జరుగుతున్న దాడులను, నివారించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ పిటిడి(ఆర్టీసీ) బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పి. శేషగిరిరావు ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి ,విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వై.సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి శ్రీ ప్రతిపాటి శ్రీధర్ , బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి. శ్రీరామ్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ ఈ సమస్యను శాసనసభ్యులు సుజనా చౌదరి దృష్టికి తీసుకువెళ్లి భవిష్యత్తులో ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ లపై దాడులు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించే దిశగా అడుగులు వేయాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్సుధర్ అన్నారు. ఆ కళాశాల కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఓనం వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో కేరళ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి సందడి చేశారు. విద్యార్థినులు కేరళా సంప్రదాయ నృత్యమైన తిరువాతిర నృత్యాన్ని ప్రదర్శించారు. వేడుకలను పురస్కరించుకొని కళాశాల కార్యదర్శి చిట్టా అమర్సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా భారతీయ సంస్కృతిపైనా పట్టు సాధించాలన్నారు. విద్యార్థులు ఐక్యత, వారసత్వం, సంప్రదాయ విలువల పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో సందడి చేశారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ పర్యవేక్షించారు. కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య, ఉపాధ్యక్షులు పొట్టి సురేంద్రకుమార్, సహాయ కార్యదర్శి గ్రంధి పవన్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్విమ్మింగ్ పూల్ పై పలు ఆరోపణలు

**అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి.**




**మచిలీపట్నం సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్ లో ఉన్న స్విమ్మింగ్ పూల్ పరిస్థితి రోజురోజుకీ అధ్వానంగా తయారవుతోంది. స్విమ్మింగ్ చేయడానికి వచ్చిన వారికి చర్మవ్యాధులు సోకుతున్నాయి అంటూ వాపోతున్నారు. స్విమ్మింగ్ పూల్ నీరు కలుషితంగా ఉంటున్నాయి. వారానికి ఒక్క పర్యాయం కూడా శుభ్రం చేయడం లేదని సిమ్మర్స్ ధ్వజమెత్తుతున్నారు. ఇటీవల స్విమ్మింగ్ కు వచ్చే కొంతమంది పిల్లలు, పెద్దలు స్విమ్మింగ్ పూల్ లో నీరు కలుషితంగా ఉంటున్నాయి అని వాపోయారు. ఈ విషయమై డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఝాన్సీకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆమె పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మచిలీపట్నం లో ఉన్న స్విమ్మింగ్ పూల్ కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కింద ఉంది. నిత్యం స్విమ్మింగ్ పూల్ లో వాటర్ ని తనిఖీ చేసుకొని శిక్షణ పొందే సిమ్మర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా క్రీడా శాఖ అధికారిని పై ఉంది. అయితే ఆమె నియంత పోకడలు స్విమ్మింగ్ పూల్ కు వచ్చే విద్యార్థులకు, జిల్లాలో క్రీడాకారులకు తలనొప్పిగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. స్విమ్మింగ్ పూల్ లోని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం శానిటేషన్ లేకపోవడం క్రీడాకారులను, శిక్షణ తీసుకునే యువకులను మరింత దుర్భరంగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. అర్హత లేని ట్రైనర్ లు స్విమ్మింగ్ పూల్ లో స్విమ్మింగ్ కు శిక్షణ ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇటీవల జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ పై అనేక ఆరోపణలు వెలివెతుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా సిమ్మింగ్ పూల్ కార్యాలయంలో ఉద్యోగాలను తన కుటుంబ సభ్యులను నియమించారని విమర్శలు ఉన్నాయి. జిల్లా క్రీడా శాఖ అధికారి తన కుటుంబ సభ్యులను అటెండర్, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులు గా నియమించుకున్నారని బాహాటంగా చెప్పుకుంటున్నారు. అలానే డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా జిల్లాలో క్రీడలలో స్విమ్మింగ్, జిమ్, కబాడీ వివిధ క్రీడల్లో శిక్షణ ఇచ్చే కొంతమందికి శిక్షకులకు అర్హత లేని వారిని నియమించారని ఆరోపణ ఉన్నాయి. క్రీడలలో, స్విమ్మింగ్ లో నైపుణ్యం ,అర్హత సర్టిఫికెట్ లేనివారు క్రీడల్లో శిక్షణ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. గతంలో అర్హత కలిగిన శిక్షకులు ఉండేవారు ప్రస్తుతం మీరు లేకపోవడం కృష్ణాజిల్లా క్రీడలకు తీరని లోటుగా తెలుస్తోంది. సాయంత్రం సమయంలో స్విమ్మింగ్ పూల్ ప్రాంతాల్లో పార్టీలు జరుగుతున్నాయని విమర్శలు కూడా లేకపోలేదు. ఇటీవల శిక్షణకు వచ్చిన ఒక విద్యార్థిని స్విమ్మింగ్ పూల్ ప్రాంతంలో పార్టీ పేరుతో పిలిచి కూల్ డ్రింక్ లో మద్యం కలిపి ఇచ్చారు అని స్వయంగా విద్యార్థిని తల్లి ఆరోపించింది. ఈ విషయమై జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి తో విద్యార్థినీ తల్లి చరవాణిలో తీవ్రమైన సంభాషణ కూడా జరిగినట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా స్విమ్మింగ్ పూల్ పై వస్తున్న ఆరోపణలను పరిగణలోకి తీసుకొని ఉన్నతాధికారులు వాటిపై విచారణ జరిపి క్రీడాకారులకు, స్విమ్మింగ్ శిక్షణ తీసుకునే వారికి అనువుగా ఉండే విధంగా స్విమ్మింగ్ పూల్ ను సిద్ధం చేయాలని అలానే స్విమ్మింగ్ పూల్ వాటర్ ను క్లీనింగ్ చేసి, సర్టిఫికెట్ అర్హత కలిగిన వారిని శిక్షకులుగా నియమించి జిల్లా క్రీడా శాఖను అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం

**16 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేత**



**చేజర్ల సెప్టెంబరు 06 (వార్తాప్రభ)** చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురు పూజోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో 16 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మండల విద్యాశాఖాధికారి శ్రీమతి ఇందిర పాల్గొన్నారు.ముఖ్య అతిథులు మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయ భాస్కర్ రెడ్డి యంపిడిఓ అమర్ చేజెర్ల మాజీ యం.పి.పి రావి పెంచలరెడ్డి బాలిరెడ్డి రమాదేవి చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి లక్ష్మీ నరసారెడ్డి డి.సి మస్తానయ్య సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## రైతులకు సహకార రుణాలు సకాలంలో ఇచ్చి, రైతులను ఆర్థికంగా ఆదుకుంటాం

**సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి**



**కనిగిరి సెప్టెంబర్ 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సర్వసభ్య సమావేశం ఎంపీడీవో బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో పామూరు పి ఎ సి ఎస్ చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు మాట్లాడుతూ రైతు సమస్యలపై అవగాహన కల్పిస్తూ, రైతులకు సహకార రుణాలు సకాలంలో ఇచ్చి ఆదుకుంటామని, రైతులను ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. పామూరు పట్టణంలోనే యూరియా డిఏపి రైతులకు అందుబాటులో ఉంచి ఎటువంటి కొరత లేకుండా చూస్తామని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, తాసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులు పాత్ర కీలకం అని ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి.

**ముదినేపల్లి సెప్టెంబర్ 6 (వార్తా ప్రభ)** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుని ముదినేపల్లి మండల విద్య కుటుంబం ఆధ్వర్యంలో,స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం లో,ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా డా..సర్వేపల్లి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంపీపీ సత్యనారాయణ విద్యాశాఖ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ, 'ఉపాధ్యాయ వృత్తి చాలా ప్రాముఖ్యమైనది.విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించేందుకు నిత్యం కృషి చేయాలి. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి. విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ప్రొఫెసర్, శాస్త్రవేత్త తదితర లక్ష్యాలను ఏర్పాటు చేసుకునేలా వారి బంగారు భవిష్యత్‌కు పునాది వేయాలి. ఉపాధ్యాయుల మీద అదనపు భారం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని ఎంపీపీ గారు అన్నారు.ఉత్తమ ఉపాధ్యయలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం. ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలి. ఉపాధ్యాయ వృత్తి.. ఉద్యోగం కాదు. ఒక బాధ్యత' అని అన్నారు.ఈ కార్యక్రమం లో.మండల విద్యాశాఖాదికారి-2 . నరేష్ గారు, ఎంపీడీవో. రామకృష్ణ ,పెయ్యేరు సర్పంచ్ అల్లు సుశీల, రాష్ట్ర నాయకులు ఈడే వెంకటేశ్వరావు , మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధ్యక్షులు, విద్యార్థులు,పాల్గొన్నారు.



## ఆర్టీసీ లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సమైక్యంగా పోరాడాలి

**● ఆర్టీసీ లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి ● ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు కల్పించిన సర్క్యులర్ 24/2006 ను అమలు చేయాలి ● ఎస్సీ, ఎస్టీ అధికారులు, సూపర్ వైజర్లపై, ఉద్యోగుల పైన జరిగే వేధింపులు అరికట్టాలి ● గుడిసె దేవానంద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**విజయవాడ,సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ ను రాష్ట్రానికి తీసుకొచ్చి మన సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తానని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ తెలిపారు. శనివారం స్వాతంత్ర్య సమరయోధుల భవన్ లో ఏర్పాటు చేసిన ఏపీపీటీడీ మరియు ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను బాగు చేసే ఉద్యోగులుగా ఎస్సీ, ఎస్టీ లు ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాని వాస్తవ జీవితంలో వచ్చేటప్పటికి వారిని తోటి ఉద్యోగులతోపాటు ఉన్నతాధికారులు ఎన్నో ఇబ్బందులు పెట్టడం సోచనీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అవుతున్నా ఇంకా ఎస్సీ, ఎస్టీ లను అంటరానివారిగానే చూస్తున్నారన్నారు. ఈ పరిస్థితులు మారాలంటే మనం పోరాటాలు చేయకతప్పదన్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసులుగా మనం ఆయన చూపిన బాటలో పయనించక తప్పదన్నారు. అప్పట్లో ఆయన ఒక్కడే మన జాతి కోసం పోరాడారని, ఇప్పుడు ఎంతోమంది చదువుకున్న వాళ్లు ఉన్నా పోరాడే తత్వం కొరవడిందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ఏవీ రాజు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు. ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. ఎవ్వరికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఉద్యోగులకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఆర్టీసీ లో కల్పించిన గ్రీవెన్స్ జాయింట్ మీటింగ్ సర్క్యులర్ నెం. టీడీ 24/2006 ను తక్షణం అమలు చేయాలన్నారు.ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యలక్షి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అధికారులు, సూపర్ వైజర్లపై, ఉద్యోగుల పైన జరిగే వేధింపులను వెంటనే అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. థామస్ రావు, పి. సుభాష్, ఆర్టీసీ ఉద్యోగులు, తదితర రాష్ట్ర స్థాయి నేతలు పాల్గొన్నారు.

## దళితులపై దాడిని ఖండిస్తూ,దళిత సంఘ నేతల నిరసన, న్యాయం కోసం డిమాండ్.





**కైకలూరు సెప్టెంబర్ 6 (వార్తా ప్రభ)**కైకలూరు మండలం దానగుడేం గ్రామంలో దళితులపై జరిగిన దాడి తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఈ ఘటనను ఖండిస్తూ దళిత సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో కైకలూరులో చేరి నిరసన వ్యక్తం చేశారు.వీరు మాట్లాడుతూ, దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు."దళితులపై దాడి అంటే సమాజంపై దాడి చేసినట్లే. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులను అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలి. బాధిత కుటుంబాలకు తక్షణం న్యాయం చేయాలి" అని సంఘ నేతలు డిమాండ్ చేశారు.గ్రామంలో జరిగిన ఈ ఘటనతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. పెద్దఎత్తున పోలీసులు మోహరించి అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.దళిత సంఘ నేతలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టే అవకాశముందని తెలుస్తోంది. బాధితులకు తక్షణ న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.'

## నూతన ధర్మకర్త ల మండలి ప్రమాణ స్వీకారం.....



**కృత్తివెన్నుసెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం చైర్మన్ గా చేకూరి వెంకటరావు (కృత్తివెన్ను) స్థానిక గుడి దెబ్బలో కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు దేవదాయ-ధర్మాదాయ శాఖ కమిషనర్ విజయవాడ వారు నూతన ధర్మకర్తల మండలని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం ఉదయం పది గంటలకు విరిచే ప్రమాణస్వీకారం మచిలీపట్నం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావు నిర్వహించారు. ధర్మకర్తలుగా ప్రమాణస్వీకారం చేసిన వారు . చేకూరి వెంకట్రావు ఈద సౌదామని మోక దుర్గ నాగజ్యోతి బాలం శ్రీనివాసరావు తుమ్మ లక్ష్మి, దాసరి శ్రీనివాస్ బాడిత నాగబాబు నూతిలపాటి రేవతి మాలువలస మహాలక్ష్మి ల నూతన ధర్మకర్తలగా కోట మురలీకృష్ణ ఆలయ అర్చక స్వామిని ఎక్స్ - ఆఫీసియో మెంబర్ గా నియమించారని తదనంతరం చేకూరి వెంకట్రావు ని నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ స్థానిక ప్రజాప్రతినిధులు భారీ స్థాయిలో భక్తులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ దంపతులు ఒడుగు తులసీ రావు,పిన్నెంటి రత్తయ్య నెక్కంటి భాస్కరరావు,వలవల సత్యనారాయణ బస్వాని బంగారు రాజు బొర్రా ఏడు కొండలు తిరుమలశెట్టి చంద్రమౌళి కూనసాని చిన్న,సూరగాని బ్రహ్మం నాగిడిచెన్నకేశవరావు బొర్రా కాశి,దాసరి బాల ఏసు భూపతి రమేష్ పుప్పాల రాము,ఆకునూరిరత్నం నడకుదిటి ఆంజనేయులు తిరుమానిఏసు బెల్లంకొండ లక్ష్మణ్ దాస్ దాసరిఆదినారాయణ బొర్రా మురళి బస్వాని అశోక్ పడమటి నాగేశ్వరరావు తమ్ము ఏడు కొండలు కర్రింసెట్టిచిన్నారి బొల్లంఅబద్ధం కొక్కిలి గడ్డ పరమేశ్వరావు పాశం నాగమల్లేశ్వరావు నాగడిగోవిందు కొల్లాటి సత్యనారాయణ పట్టపు శ్రీను మరియు బోర్డు సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు.

## కొండపల్లి లో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొండపల్లి సిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మునిసిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, జనసేన పార్టీ అధికార ప్రతినిధి మైలవరం నియోజకవర్గం ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా కిరణ్ పాల్గొన్నారు.కమిటీ సభ్యులు వారిని సత్కరించారు. విగ్రహాన్ని కొండపల్లి పుర వీధుల్లో ఊరేగించారు.

## పభుత్వం పెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని నీరుగారుస్తున్న వైనం...

**విజయవాడ, సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో కొంత మంది ఆర్.టి.సి. డ్రైవర్లు బస్సులు ఖాళీగా వెళ్ళినా పర్వాలేదు, మహిళా ప్రయాణికుల్ని మాత్రం బస్ ఎక్కకుండా దురుసుగా సమాధానం చెప్తూ విసుక్కుంటున్నారు అని మహిళా ఉద్యోగులు,రోజువారి పనులకు బయటికి వెళ్లే మహిళలు వాపోతున్నారు.ప్రభుత్వం ఫ్రీ బస్సులు పెట్టిన తర్వాత కొన్ని సర్వీసులు నిలిపివేసినట్టు కూడా వారు ఆరోపిస్తున్నారు.ఈ ఇబ్బందులు పడలేక మాకు ఫ్రీ బస్ వద్దు సకాలంలో సర్వీసులు నడిపితే చాలు అని మహిళలు కోరుకుంటున్నారు.ప్రభుత్వం దీనిమీద దృష్టి పెట్టి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆర్టీసీ ఉద్యోగులకు తగు సూచనలు చేయాలని మహిళలు ప్రభుత్వాన్ని, ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

## బొల్లా నరసింహారావును అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మన్నం రమణయ్య





**కనిగిరి సెప్టెంబర్ 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బొల్లా నరసింహారావును నియమిస్తూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పామూరు మండల టిడిపి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొల్లా నరసింహారావుకు పామూరు మండల రైతు సంఘం తరపున, కార్మికుల తరపున, రైతు కూలీల తరపున మనం రమణయ్య శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు. బొల్లా నరసింహారావు భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని దివంగత బొల్లా మాల్యాద్రి చౌదరి నడిచిన బాటలో ముందుకు సాగాలని ప్రతి ఒక్క కార్యకర్తకి పిలిస్తే పలికే మనిషిలాగా బిఎంసీని గుర్తుచేస్తూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి ఒక్కరికి, ప్రతి కార్యకర్తకి నేనున్నాను అని అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య ఆకాంక్షించారు

## గోమాతల ఆహారం కు దాతలు ముందుకు రావాలి- మార్కెట్ యార్డ్ చైర్మన్



**మచిలీపట్నం సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మార్కెట్ యార్డులోని బృందావనపుర గో సంఘం లో ఉన్న గోమాతలకు దాతలు సహాయ సహకారాలు అందించండి అని మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని అన్నారు.మార్కెట్ యార్డ్ లోని బృందావనపుర గో సంఘం ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్, ఎం. గోపాల్ రావుకు మల్లికా దీప్తి, మల్లికా కీర్తి ల జన్మదినం పురస్కరించుకుని శనివారం మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని, బ్రాహ్మణ సంఘం నాయకుడు, పి. వి. ఫణి కుమార్ లు గోమాతలకు రెండు క్వింటాళ్ల తౌడు అందించారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో ఉన్న గోవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, గోమాతలకు స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి వరిగడ్డి, తౌడు, తెలగపిండి, పచ్చి గడ్డి ఇలాంటివి బహుకరించి గోమాతలను ఆదుకోవాలని కోరారు. మల్లికా దీప్తి, మల్లికా కీర్తి ల పుట్టినరోజు వేడుకలకు ఆర్భాటాలకు పోకుండా గోమాతలకు రెండు క్వింటాళ్ల తౌడు అందించడం అభినందనీయమని, ఇలా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు గోమాతలకు అందించాలని కుంచే నాని కోరారు.

## గోడ పత్రికను ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు



**మచిలీపట్నం సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన సింహాద్రి రమేష్, పేర్ని కిట్టు ,ఉప్పాల రాము. మచిలీపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 09 న జరగబోవు అన్నదాత పోరు కార్యక్రమం పోస్టర్ ను శనివారం మచిలీపట్నం వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ప్రజలకు కార్యకర్తలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉప్పాల రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ సింహాద్రి రమేష్ , మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి పేర్ని కిట్టు, మచిలీపట్నం ,పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శక్తి నగర్ వద్ద పశువులను వధించడం ఆపాలి

**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 6(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక శక్తి నగర్ సెయింట్ జేవియర్ స్కూల్ వెనుక వీధిలో పశువులను వధించి విక్రయించడం ఆపాలని స్థానికులు కోరుతున్నారు. ఆ వీధిలోని నాలుగు అడుగుల రోడ్డులోని రెండు వైపులా డ్రెయినేజీల్లో పశువుల వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నీరు పారకుండా నిలిచిపోతుందని చెబుతున్నారు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయని, పిల్లలు, పెద్దలు విష జ్వరాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కొద్ది రోజుల క్రితం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించినా ఫలితం కనిపించలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి పశువులను వధించడం ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# "బేటీ బచావో – బేటీ పడావో" పై విద్యార్థినులకు అవగాహన



**చంద్రగిరి : సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పదవ తరగతి విద్యార్థినులకు "సంకల్ప్ కార్యక్రమం" లో భాగంగా పది రోజుల ప్రత్యేక అవగాహన శిబిరం శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల హై స్కూల్‌లో 6వ నుండి 10వ తరగతి విద్యార్థినులకు "బేటీ బచావో – బేటీ పడావో" ప్రాముఖ్యతను వివరించే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పి. ఆర్.ప్రదీప హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, వ్యక్తిగత %ఒ% రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం, బాలల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, అలాగే "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" అంశాలపై విద్యార్థినులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి చంద్రగిరి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ టాటా బాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంకల కలవగుంటలో అంగన్వాడి బాలలకు బ్యాగ్స్ పంపిణీ



**పెడన సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం లంకలకలవగుంట గ్రామంలో శనివారం నాడు అంగన్వాడి పిల్లలకు బ్యాగ్స్ పంపిణీ జరిగింది. కారుణ్య యూత్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు తూము మధుసూదనరావు అనే దాత ఈ బ్యాగులను అందజేశారు. జాతీయ పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలు పసిపిల్లలకు సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్ )ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పిట్ల కల్పవల్లి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. చదువుకున్నవారు నిరక్షరాస్యులకు ఈ విషయాన్ని చెప్పాలనిసూచించారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ వర్కర్స్ నాగలక్ష్మి నాగరత్నం జ్ఞాన సుందరి పంచాయతీ కార్యదర్శి శిరీష తదితరులు పాల్గొన్నారు

# నందిగామలో ఉచిత వైద్య శిబిరం



**పెడన సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం నందిగామ గ్రామంలో శనివారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చేవెంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సి) ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా వంద మందికి పైగా రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. వైరల్ ఫీవర్స్ సర్వత్ర వ్యాపిస్తున్న సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారి ప్రదీప్ కుమార్ ప్రజ లకు సూచించారు. ఈ పంచాయతీ పరిధిలో వైరల్ ఫీవర్స్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పంచాయతీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జీవి సత్యనారాయణ ఎంపీహెచ్ఏ సుధాకర్ ఏఎన్ఎం అంజలి 104 సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# జి.కొండూరు మండలంలో ఎక్కడా యూరియా కొరత లేదు-సి.హెచ్.సూరిబాబు



**జి.కొండూరు: సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జి కొండూరు మండలంలో యూరియా కొరత ఎక్కడా లేదని స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరిబాబు శనివారం తెలిపారు.జి కొండూరు మండలంలో యూరియా స్టాకు వివరాలను ఆయన తెలియజేశారు. వెలగలేరు పిఎసిఎస్ నందు 20 మెట్రిక్ టన్నులు,కవులూరు పిఎసిఎస్ నందు 30 మెట్రిక్ టన్నులు, చెవుటూరు పిఎసిఎస్ నందు 10 మెట్రిక్ టన్నులు,వెల్లటూరు పిఎసిఎస్ నందు 15 మెట్రిక్ టన్నులు, వెలగలేరులో శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్ నందు 4.950 మెట్రిక్ టన్నులు,కోడూరు లో శ్రీ ధనలక్ష్మి ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ నందు 4.950 మెట్రిక్ టన్నులు,కోడూరు లో శ్రీ సాయి కృష్ణ ఏజెన్సీస్ నందు 9.925 మెదక్ టన్నులు మొత్తం 94.825 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారి సూరిబాబు తెలియజేశారు.

# ఆడపిల్లే అవనికి వెలుగు బేటి బచావో బేటిపడావో



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 6(వార్తాప్రభ)**ఏలూరు జిల్లా నూజివీడు మండలం మద్దాయి కుంట గ్రామం నందు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కిశోర బాలిక వికాస అవగాహనా కార్యక్రమం ప్రధానోపాధ్యాయుల దారపురెడ్డి భాస్కర్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నూజివీడు సూపర్వైజర్ కే ధనలక్ష్మి ఎదుగుతున్న ఆడపిల్లలను వివాహ వయసు గురించి వివరిస్తూ ఆడపిల్లలు బాల్య వివాహాలకు బలికావద్దని పురుషుల వివాహ వయసు 21 సంవత్సరాలు బాలికల వివాహ వయస్సు 18 సంవత్సరాలుఅని, ఆడపిల్లను రక్షిద్దాం, ఆడపిల్లను చదవనిద్ధం ఆడపిల్లను ఎదగనిద్దాం, ఆడపిల్ల కు చదువు ఎంత అవసరమో వివరించారు. మిషన్ శక్తి, ఫోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని బాలికలకు సూచించారు. స్థానిక ఏ ఎన్ ఎం మల్లికా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థినులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర్ రావు మాట్లాడుతూ ఆడపిల్ల చదువు అవనికి వెలుగని ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, చదువుకోనిద్దామని చెప్పి బాల్య వివాహాలకు నో చెప్పాలని, ఆడపిల్లల ఆరోగ్యంగా ఉంటే తమ కుటుంబం అంతా ఆరోగ్యవంతంగా ఉంటారని, ఎదుగుతున్న ఆడపిల్లలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక హిందీ ఉపాధ్యాయిని జవాజి పద్మ, మరి బంధం అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఎన్ఎస్ఎ కి విజిటింగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంకు ఎంపికైన డా.జె. రాముడు



**మైలవరం : సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ విసిటింగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్ కు మైలవరంలోని డాక్టర్ లకి రెడ్డి హనిమి రెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి డా. జె. రాముడు ఎంపిక అయినట్లు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి శనివారం తెలియజేశారు.ఈ ప్రోగ్రాం ద్వారా వారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్లాంట్ సైన్సెస్ డిపార్ట్మెంట్లో ఒక నెల కోలాబరేటివ్ గా రీసెర్చ్ వర్క్ కు అనుమతి పొందినట్లు తెలియజేశారు.ఈ ప్రోగ్రాం ద్వారా ఒక నెల కు గాను 30 వేల రూపాయలు ఫెలోషిప్, మరియు ట్రావెల్ సౌకర్యాలు కల్పిస్తారని ప్రిన్సిపాల్ రవి తెలిపారు.దీని ద్వారా రూరల్ డిగ్రీ కళాశాలలో కూడా యూనివర్సిటీల తో పాటుగా రీసెర్చ్ జరగటానికి అవకాశం ఉంటుందనన్నారు.ఐఎన్ఎస్ విసిటింగ్ సైంటిస్ట్ ఫెలోషిప్ పొందినందుకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, కామర్స్ విభాగాధిపతి ఎం.శ్రీనివాసరావు, వి.ఉమా లక్ష్మి ఇతర అధ్యాపకులు డాక్టర్ జె.రాముడి ని ప్రత్యేకంగా అభినందించారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన వద్దు- యార్లగడ్డ



**గన్నవరం : సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో గన్నవరం నియోజకవర్గంలో వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కోసం రైతుల ఆందోళన చెందవద్దని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. నియోజకవర్గం లోని ఉంగుటూరు మండలంలో 171.45 మెట్రిక్ టన్నులు, బాపులపాడు మండలంలో 126.45 మెట్రిక్ టన్నులు, గన్నవరం మండలంలో 65.47 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న ఎరువులను పారదర్శకంగా రైతులందరికీ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైతులందరికీ ప్రభుత్వ ధరకే యూరియాను ఇతర ఎరువులను అందిస్తామని ఎక్కడైనా ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైన యూరియాను ఆర్. బి. కే లు, అధికారిక ఎరువుల దుకాణాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉన్న ఎరువులు సరిపోకపోతే అవసరమైనంత మేరకు ఎరువులను తీసుకువచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినట్లు యార్లగడ్డ వివరించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎరువుల కొరతను నివారించేందుకు మనరాష్ట్రానికి ఎక్కువ మొత్తంలో కేటాయింపులు చేసేలా కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం మంతనాలు చేస్తున్నట్లు చెప్పారు. ఎరువుల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటే తనకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా యార్లగడ్డ సూచించారు.

# కార్నర్ స్టోన్ వోకేషనల్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**కైకలూరు సెప్టెంబర్ 6 (వార్తా ప్రభ)**కార్నర్ స్టోన్ వోకేషనల్ జూనియర్ కాలేజీలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తగా చేరిన విద్యార్థులను స్వాగతిస్తూ సీనియర్లు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం కైకలూరులో పండుగ వాతావరణాన్ని సృష్టించింది.వేడుకల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. ముఖ్యంగా విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే స్కిట్స్, ఫ్యాషన్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ప్రతిభను ప్రదర్శించే అన్ని రంగాల్లో ముందుకు రావాలి. మా కాలేజీ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని అన్నారు.విద్యార్థులను ప్రోత్సహించేందుకు అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆనందోత్సాహాలతో సాగిన ఈ ఫ్రెషర్స్ డే వేడుకల్లో కొత్తవారు సీనియర్లతో కలసి తమ ప్రతిభను ప్రదర్శించి చప్పట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు కైకలూరు టౌన్ సీఐ, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకుల మన్నాడు పిఎసిఎస్ ను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి



**పెడన వార్తప్రభ సెప్టెంబర్ 6**గూడూరు మండలం ఆకులమన్నాడు ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామంలో శనివారం నాడు యూరియా పంపిణీని గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఎసిఎస్ )లో పద్మావతి పరిశీలించారు .వ్యవసాయ శాఖ కృష్ణా జిల్లా సంయుక్త సంచాలకులు పద్మావతి ఈసందర్బంగా మాట్లాడుతూ జిల్లాకు గత 5 రోజుల్లో 3150 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరింత యూరియా దిగుమతి అవుతుందని తెలిపారు. యూరియానువ్యవసాయ శాఖ వారి సిఫారసుల ప్రకారమే వాడుకోవాలని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు ఎజ్జు శివాజీ సిఈఓ పెన్నేరు రామకృష్ణ పాల్గొన్నారు.

# యువత స్వావలంబన సాధించాలి

## -సైకాలజిస్ట్ ఫాజియా తరన్నుమ్



**మైలవరం:సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యువత స్వావలంబన సాధించాలనిప్రముఖ సైకాలజిస్ట్ మరియు కౌన్సిలింగ్ నిపుణులు ఫాజియా తరన్నుమ్ అన్నారు.స్థానికడా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫిక్కీ ఫ్లో సంయుక్తాధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఫాజియా తరన్నుమ్ మాట్లాడుతూ యువత తమ లక్ష్యాలను తాము నిర్ణయించుకొని, లక్ష్యాలను సాధించడానికి తగిన సాధనాలను ఎంచుకొని, ఆలోచనతో కూడిన ఆత్మ విశ్వాసంతో స్వావలంబన సాధించాలని ఉధోదించారు.విద్యర్థులు తమ భావోద్వేగాలను ఎలా నియంత్రించుకొని, భవిషత్తును తెలివితేటలతో ఆత్మవిశ్వాసంతో నిర్మించుకోవాలో అవగాహన కల్పించారు. ఇతరులతో అర్థవంతమైన సంబంధాలను పెంపొందించుకొని,సంతోషాలను పంచుకో గలగడం, దీర్ఘకాలం మనతో కలిసి ఉండే స్నేహితులను సంపాదించుకోవడం, నైపుణ్యాల ను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకుంటూ, విలువలతో కూడిన ప్రవర్తనను అలవర్చుకోవడం ద్వారా జీవిత ప్రయాణాన్ని మరింత ఆహ్లాద భరితంగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ఆంగ్ల అధ్యాపకులు బి.సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక వికాసం మరియు వ్యక్తిత్వ నిర్మాణం శ్రద్ధతో చేయవలిసి న, అలవరచుకోవలసిన విషయాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇళ్ల రవి మాట్లాడుతూ యువత తమ జీవితాలను తామే తెవివితో, ఆత్మ విశ్వాసంతో నిర్మించుకోవాలని, కళాశాల యంత్రాంగం ఈ దిశగా విద్యార్థులకు అవసరమయ్యే సాధనాలను సమకూరుస్తుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# భక్తి గీతాలు ఆలపించిన అలయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీ అభ్యుదయ సభ్యులు



**కాకినాడ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అలయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీ అభ్యుదయ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా కాకినాడ గోల్డు మార్కెట్, గ్లాస్ హౌస్ సెంటర్ లో గల వినాయకుని మందిరం వద్ద అభ్యుదయ క్లబ్ ప్రెసిడెంట్ రాంక సంధ్య అధ్యక్షతన క్లబ్ ఎక్స్ టెన్షన్ ఛైర్మెన్ గాయనిసింగంశెట్టి పద్మ ఆధ్వర్యంలో వారి క్లబ్ సభ్యులు భక్తి కార్యక్రమాలలో భాగంగా ప్రజలలో ఆధ్యాత్మికమైన చింతన తీసుకురావాలనే భావంతో గాయని సింగంశెట్టి పద్మ 20 మంది క్లబ్ సభ్యులు కలసి అనేక భక్తి గీతాలు ఆలపించారు.ఈవిధంగా వారు స్వామి వారి ఆశీస్సులు పొందగలి అనేకమైన భక్తుల ప్రజలను మంత్రముగ్ధులను చేసినారు.భక్తుల మన్ననలు పొందినారు.

# దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.

## గాయపడిన వారిని పరామర్శించిన డిఎన్ఆర్



**కైకలూరు సెప్టెంబర్ 6 (వార్తా ప్రభ)** కైకలూరులో గణేష్ నిమజ్జనం సందర్భంగా చోటుచేసుకున్న గొడవలో గాయపడిన బాధితులు పెయ్యేద్దు అజయ్, గొంతుపులి దినేష్, ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డి.ఎన్.ఆర్ పరామర్శించారు.ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న దానగూడెంకు చెందిన బాధితులను కలసి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటనకు దారితీసిన కారణాలపై వివరాలు తెలుసుకున్నారు.ఇలాంటి అరాచకానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను మాజీ ఎమ్మెల్యే డి.ఎన్.ఆర్ కోరారు.

# కట్టుబడిపాలెం ఎన్టీఆర్ కాలనీ వద్ద రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):**జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం గ్రామ పంచాయతీ ఎన్టీఆర్ కాలనీ వద్ద రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు కట్టుబడిపాలెం గ్రామ జనసేనపార్టీ నాయకులతో కలిసి ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎ.వేణుగోపాల్ కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కట్టుబడిపాలెం పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ వద్ద రిక్వెస్ట్ స్టాప్ బోర్డు పెట్టిన గ్రామస్థులు ఎన్నిసార్లు డిపోకు వెళ్లి వినతిపత్రం ఇచ్చినా బస్సులు ఆపడం లేదన్నారు. కట్టుబడిపాలెంలో బస్సు దిగి రెండు కిలోమీటర్ల నడవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉదయం, రాత్రి స్కూల్, కళాశాల విద్యార్థులు అంత దూరం నడవాలంటే చాలా బాధగా ఉందన్నారు. సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ మధ్యాహ్నం డిపో సూపర్ వైజర్ ను పంపించి తప్పకుండా అక్కడ బస్సులు ఆగేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా మహేశ్, రవికుమార్, శివకృష్ణ, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడ బార్ అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తా

## పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని



**విజయవాడ, సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏకే భాషా, వైస్ ప్రెసిడెంట్ పిల్ల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ జి వరహ లక్ష్మీ సీనియర్ న్యాయవాది మతిన్ లు ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ సమక్షంలో ఎంపీ కేశినేని చిన్ని ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ లో 2000 మంది న్యాయవాదులు ఉన్నప్పుడు కట్టిన బార్ అసోసియేషన్ మరియు వాష్రూమ్స్, ఇప్పుడు న్యాయవాదులు 5000 మందికి పైగా ఉండటం వలన వాష్రూమ్స్ సరిపోకపోవడం వలన వాటిని ఆధునీకరించి బార్ అసోసియేషన్ బిల్డింగ్ కూడా మరమ్మత్తులు చేపించి ఆధునీకరించటం కోసం తగిన సహాయం కోసం మన ఎంపీ కేశినేని చిన్ని ని కలవడం జరిగినది. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా బి.బి. ఏ.కావలసిన సహాయం చేస్తామని చెప్పి హామీ ఇచ్చి, రాష్ట్ర అభివృద్ధి లో న్యాయవాదుల పాత్ర ఎంతో ఉందని మీ వంతు కృషి కూడా తప్పక చేయాలని చెప్పారు

# జిల్లా వైఎస్సార్సీపీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా పఠాన్ నాగులు మీరా



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):** వైఎస్సార్సీపీ జిల్లా కమిటీల నియామకం ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి గా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామానికి చెందిన పఠాన్ నాగులు మీరా నియామకం అయ్యారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపి పార్టీ ప్రారంభం నుండి పార్టీలో కీలకంగా మారారు. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యులుగా, ఆయన భార్య పంచాయతీ వార్డు సభ్యులురాలుగా ఉన్నారు.ఈ సందర్భంగా నాగులు మీరా మాట్లాడుతూ తనకు లభించిన బాధ్యతలను గౌరవిస్తూ పార్టీ బలోపేతానికి,తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి లభించడానికి కారణమైన జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ కు, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులతో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరగాలి

- శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవాలయంలో జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల ఆహ్వానపత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** అమ్మలు గన్న అమ్మ జగన్మాత ఆశీస్సులతో వాడవాడల శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు.. వైభవోపేతంగా జరగాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో గుడివాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవాలయంలో జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ఆవిష్కరించారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో జరగనున్న నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను.. ఈవో కందుల గోపాలరావు ఎమ్మెల్యేకు రాముకు వివరించారు. ఉత్సవ ఏర్పాట్లకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము చెప్పారు. గుడులకు నిలయమైన గుడివాడ వైభవాన్ని పెంపొందించేలా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తాను అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో వాడ వాడల శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు వైభవంగా జరగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, వేద పండితులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన లింగారెడ్డి పాలెం గణనాథుడు

- తొమ్మిది రోజులు పాటు గణనాధునికి ఘనమైన పూజలు
- కన్నుల పండుగగా స్వామివారి శోభాయాత్ర



**కోడూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** వినాయకుని నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా లింగారెడ్డి పాలెం శ్రీ రామ మందిరం వద్ద ఏర్పాటు చేసిన గణనాధునికి తొమ్మిది రోజులు పాటు, భక్తిశ్రద్ధలతో నియమ నిష్ట లతో విఘ్నేశ్వరునికి ధూప దీప నైవేద్యాలతో విశిష్ట పూజలు నిర్వహించారు. ఎనిమిదవ రోజు శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారి శోభయాత్ర కనుల పండగ జరిగింది భక్తి శ్రద్ధలతో, మేళ తాళాల తో, పాడుతూ పురవీధుల స్వామి వారిని ఊరేగిస్తూ గంగమ్మ ఒడికి చేర్చారు. జై జై గణేశా గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలతో గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భక్తులు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న టిడిపి నేత కనపర్తి



**కోడూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** రైతుల అవసరాల మేరకు యూరియా సరఫరాకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉన్నప్పటికీ కేంద్రంలో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వంగా ఉన్న రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర రైతులకు ప్రణాళికతో యూరియా సరఫరా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధపల్లి పీఏసీఎస్ ప్రెసిడెంట్ తోట సాంబశివరావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కొప్పనాతి వెంకటేశ్వరరావు,తోట వెంకట సూర్య నరసింహారావు,కర్రా సుధాకర్, కురాకుల శివ ప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గన్నవరం,సెప్టెంబరు** 6 (వార్తాప్రభ) : స్థానిక విద్యానగర్ లో నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తనలోని జ్ఞాన సంపదను విద్యార్థులకు పంచడం ద్వారా వారి భావి జీవితానికి బంగారు బాట వేసిన గురు దేవునిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినం సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించేటటువంటి ఉపాధ్యాయుల పేరు మీద ఒక ప్రత్యేక రోజున ఏర్పాటు చేసి ఆ వృత్తిని గౌరవించడం మన సమాజంలో అంతర్భాగం అయింది. దేశానికి కావలసిన అటువంటి యువతను అందించడంలో కీలకపాత్ర ఉపాధ్యాయులదే. మరి అలాంటి గౌరవప్రదమైన వృత్తిలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు అందర్నీ మరియు బోధనేతర సిబ్బందిని కూడా వారి యొక్క సేవలకు తగినట్లుగా అందర్నీ సన్మానించడం జరిగింది. విద్యార్థులు ప్రదర్శనలతో, నాటికలతో, పాటలతో ఉపాధ్యాయులందరినీ ఆనందింపచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ భాషా ,ఏజీఎం సత్తిరెడ్డి , ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ శిరీష , ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ అనూష, అకాడమిక్ డీన్ నవీన, ఏవో ప్రసాద్ ,ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : ఎమ్మెల్యే రాము

**గుడివాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్వర్గీయ కంచనపల్లి నాగ కుమారి టీచర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్జీవో హెూం ప్రాంగణంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన సీనియర్ ఉపాధ్యాయులను సత్కరించి నాగ కుమారి టీచర్ స్మారక జ్ఞాపికలను అందజేశారు. ముందుగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయ వర్గాలకు ఎమ్మెల్యే రాము టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీ, పురుషుల మధ్య సమాజంలో ఉన్న అంతరాన్ని తొలగించడంలో ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని, విద్యార్థి దశలోనే బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా.. ఉపాధ్యాయులు తమ ఆలోచనలకు తగ్గట్టుగా వారిలో సృజనాత్మక శక్తిని పెంపొందించాలని సమావేశంలో ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులను గౌరవించుకునేలా ఇంతటి మంచి కార్యక్రమాలు నిర్వహించిన కుంచనపల్లి సుబ్రహ్మణ్యాన్ని ఎమ్మెల్యే రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్



కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బురగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, ఎన్జీవో అసోసియేషన్ కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, కైకలూరు ఎంఈఓ రామారావు, ట్రస్ట్ కన్వీనర్ కంచనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయ సంఘాల పెద్దలు సత్యనారాయణ.. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని పలు పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవులకే వన్నె తెచ్చిన భారతరత్న రాధాకృష్ణన్



**కలిదిండి,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** భారతదేశపు మొట్టమొదటి ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కలిదిండి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇద్దరు విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నూకల శ్యామల రావు గుప్తా మాట్లాడుతూ 1946లో సర్వేపల్లి భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా కీలక పాత్ర పోషించారు. 1947 ఆగస్టు 14, 15 తేదీ మధ్య రాత్రి స్వాతంత్ర్యోదయం సందర్భాన శ్రీ రాధాకృష్ణన్ చేసిన ప్రసంగం భారతీయులను ఎంతో ఉత్తేజపరిచింది. ప్రధాని నెహ్రూ కోరిక మేరకు డాక్టర్ రాధాకృష్ణన్ 1952-62 వరకు భారత ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. 1962లో బాబూ రాజేంద్రప్రసాద్ తర్వాత సర్వేపల్లి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాలు సర్వేపల్లిని గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. 1969లో భారత ప్రభుత్వం 'భారతరత్న'తో సత్కరించింది. సన్మాన గ్రహీతలు యరపనేని వేంకటేశ్వర రావు, యింటి సత్యనారాయణ రావు లను సత్కరించిన అనంతరం ఛైర్మన్ వివేకానంద మాట్లాడుతూ విద్యార్థికి, ఉపాధ్యాయుడికీ మధ్య సంబంధం ఎలా ఉండాలో విడమరిచి చెప్పారు. ఆచార్య రాధాకృష్ణ అధ్యాపకుడిగా, వైస్ ఛాన్సలర్గా, దౌత్యవేత్తగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఆయన సేవలు నిరుపమానం అనితరసాధ్యం ఆయన అధిరోహించిన శిఖరాలు ఆయన జీవితంలోని అసాధారణ కోణాలను మనకు వెల్లడి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ సెక్రెటరీ గోదావరి సత్యనారాయణ, డైరెక్టరు మారుబోయిన రత్నరావు, కార్యవర్గ సభ్యులు మరియు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అప్సా ఆధ్వర్యాన విద్యాసంస్థల అధిపతులకు సత్కారం

**గుడివాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** స్థానిక సత్యనారాయణపురం నందు గల వికాస్ రెయిన్బో హైస్కూల్ నందు సన్మాన గ్రహీతలు వికాస్ రెయిన్బో హై స్కూల్ కరస్పాండెంట్ పుట్టి రామచంద్రశేఖర్, విద్యాలయ హై స్కూల్ కరస్పాండెంట్ బొప్పన వెంకట విజయ భాస్కర్, శారదా వికాస్ స్కూల్ కరస్పాండెంట్ అర్జా ప్రసాద్, ఏఎఎన్యమ్ హై స్కూల్ గుడ్లవల్లేరు ఆంగ్ల ఉపాధ్యాయులు బొడ్డు వజ్ర ధర రావు, ఏఎన్యమ్ హై స్కూల్ పామర్రు తెలుగు ఉపాధ్యాయులు పూలవర్తి ములగారావు గుడివాడ, సన్ షైన్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ మామిడి రాము, ఉషోదయ హై స్కూల్ జుజ్జువరం ఉపాధ్యాయుని నర్రా దుర్గా రాణి, ఎస్విఎస్ పబ్లిక్ స్కూల్ కురుమద్దాలీ లంకపల్లి శ్రీనివాసు సన్మాన గ్రహీతలను అసోసియేషన్ సభ్యుల సమక్షంలో గురుపూజోత్సవం జరిగింది. అప్సా డెమొక్రటిక్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు విద్యా వ్యవస్థ రెండు కళ్ళు లాంటివి.. ఈ రెండు సమర్థవంతంగా పనిచేస్తేనే పదవ తరగతి ఫలితాలు వంద శాతం సాధిస్తాం అని తెలియజేశారు. గుడివాడ ఎంఈఓ రజిని, నందివాడ ఎంఈఓ లు.. కే శ్రీనివాస్, డేవిడ్ రాజు, జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వం నుండి.. అనేక.. ఒత్తిడిలకు గురవుతూ నూరు శాతం ఫలితాలు సాధిస్తున్నాం అని తెలియజేశారు. ప్రగతి విద్యాసంస్థల అధినేత సనక పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు విద్యతోపాటు నైతిక విలువలు, ఆటపాటలు కూడా ప్రైవేటు పాఠశాలలు ముందులో ఉన్నాయని



తెలియజేశారు. మొన్న డీఎస్సీ ఫలితాల్లో.. 50% ఉపాధ్యాయులు మా విద్యార్థులు అని తెలియజేశారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ చెన్నంశెట్టి కృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం స్పెల్బీ, గేమ్స్ అన్ స్పోర్ట్స్.. రాష్ట్రంలో అన్ని ప్రైవేటు ఏబూఠశాలలు విజయవంతంగా నిర్వహిస్తామని తెలియజేశారు. గుడివాడ యూనియన్ అధ్యక్షులు అర్జా ప్రసాద్ మాట్లాడుతూ 2025 పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డ్స్.. ప్రైవేటు పాఠశాలలే అందుకున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అప్స డెమొక్రటిక్ గుడివాడ డివిజన్ కార్యదర్శి లింగమనేని జగదీష్, కోశాధికారి లంకపల్లి శ్రీనివాస్, అవనిగడ్డ, కైకలూరు, గన్నవరం, ఉయ్యూరు డివిజన్ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బాల బాలికలు 200 మంది పైగా పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజ్జాన్ గౌరవ వేతనాల పెండింగ్ మొత్తాలను తక్షణం విడుదల చేయాలి



**గుడివాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** స్థానిక వైసిపి కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మైనార్టీ నాయకులు మాట్లాడుతూ వైసిపి స్టేట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ అఫీస్ ఖాన్ పిలుపుమేరకు సోమవారం ఉ॥ 10 గం॥ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇమామ్ మరియు మౌజ్జాన్ గౌరవ వేతనాలు, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వటం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఇమామ్ లకు నెలకు రూ.10,000/- మరియు మౌజ్జాన్ లకు నెలకు రూ.5,000/- గౌరవ వేతనం నిరంతరంగా చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కానీ 2025 జనవరి నుండి చెల్లింపులు జరగలేదు. ఫలితంగా 2025 సెప్టెంబర్ వరకు 8 నెలల గౌరవ వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి. ఎన్నికల కాలం అయిన 2024 ఏప్రిల్, మే, జూన్ నెలల 3 నెలల వేతనాలు కూడా చెల్లించబడలేదు.దీని వలన 2025 సెప్టెంబర్ 1 నాటికి మొత్తం 11 నెలల గౌరవ వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎన్నికల ప్రకటనకు ముందు 2024 మార్చి వరకు ఉన్న అన్ని గౌరవ వేతనాలను చెల్లించింది. కానీ ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు హామీ ఇచ్చిన వేతనాలు చెల్లించకపోవడం వల్ల ఇమామ్ మరియు మౌజ్జాన్ లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇమామ్ మరియు మౌజ్జాన్ గౌరవ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంచారజాతుల రాష్ట్ర మాజీ డైరెక్టర్ షేక్ సయ్యద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే అలీ సాహెబ్ (బాజీ), గుడివాడ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ షమ్ము, కరిముల్లా బేగ్, జిఎస్టి భాష, అబ్దుల్ రజాక్, ఖాదర్ బేగ్, డిబిఎస్ఎల్ ఖాజా, తాజూ, ఎండి యాకూబ్, ఎండి సాలేహ నూర్,అతావుల్లా ఖాన్ పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం మరియు సామూహిక జన్మదిన వేడుకలు







**గూడూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** తిరుపతి జిల్లా, గూడూరు లో శనివారం రెండవ పట్టణం లోని ఎపిటీడబ్ల్యూఆర్ మినీ గురుకులం నందు సేవా తత్పురులు"మయూరి శ్యాం" పర్యవేక్షణలో ఉపాధ్యాయులు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఆ తదుపరి 13 మంది విద్యార్థునులకు వారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు ని ముఖ్య అతిథి శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) , హెడ్మాస్టర్ మేరీ ప్రియత మరియు ఉపాధ్యాయినులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా "మయూరి" శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన ఒక్క ఉపాధ్యాయ వృత్తి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, ఎందుకంటే విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నతమైన స్థానంలో నిలబెట్టడం ద్వారా దేశాభివృద్ధికి నాంది పలుకుంతుందని అన్నారు. ప్రిన్సిపల్ ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో మీ తల్లిదండ్రులకి గౌరవం పెరగాలంటే మీరు ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు.... హెడ్మాస్టర్ మేరీ ప్రియత మాట్లాడుతూ మీరందరూ భవిష్యత్తులో ఉన్న స్థాయికి వచ్చినప్పుడే గురువులుగా మాకు ఆనందం అని, అందుకే మీరందరూ ఇప్పటినుంచే ఇష్టపడ చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత ఏ వెంకటేశ్వర్లు వారి సతీమణి లావణ్య , ఉపాధ్యాయునులు లలిత ,పద్మావతి ,చంద్ర ,లావణ్య నగూరమ్మ ,అంకమ్మ ,వనమ్మ కల్పన ,రమణమ్మ మరియు విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

# అంబయ్య కు నివాళ్లులు అర్పించిన వై.సీ.పి. నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని తోటచర్ల గ్రామానికి చెందిన గింజుపల్లి అంబయ్య అనారోగ్యంతో మరణించారు.విషయాన్ని తెలుసుకొని శనివారం వారి నివాసానికి వెళ్లి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు నివాళు లర్పించారు.అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.వారితో పాటు గ్రామ సర్పంచ్ కునుగంట్ల కోటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, కుంటముక్కల శ్రీనివాసరావు, కుంటముక్కల శివ, కోపూరి సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తినేని హనుమంతరావు, ఉప సర్పంచ్ కాకాని వెంకటకృష్ణ, కాకాని రమేష్ పాపట్ల కరుణాకర్ తదితరులు నివాళులు అర్పించారు.

# వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో పాత్రికేయుల దినోత్సవం



**గుడివాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మందిరంలో పాత్రికేయుల చిరు సత్కారం ఘనంగా జరిగింది. పల్లెబాట విలేకరి డిఆర్పీ ప్రసాద్ వార్తా ప్రభ విలేకరి వీర్ల శ్రీనివాస్ లకు చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మందిరం నిర్వాహకులు పోకూరి మోహన్ రావు మాట్లాడుతూ అనేక స్వచ్ఛంద సేవా సంస్థల సేవా కార్యక్రమాలని ప్రజలందరికీ తెలిసేవిధంగా ప్రచురించే విలేకరులని అభినందించడం అభినందనీయమని పేర్కొన్నారు. పల్లెబాట ప్రసాద్ మాట్లాడుతూ వాసవి జాగృతి క్లబ్ అనేక సేవలు చేస్తున్నందుకు వారిని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకటప్రసాద్, కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, నేత్రదాన ప్రోత్సాహకులు గాదె మోహన్ బాబు, పెరుమాళ్ళ జగదీష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఋతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన..



**గుడివాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఋతు క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ జ్యోతి, సుభాషిణి మరియు రేవతిలు మాట్లాడుతూ ఋతు క్రమ సమయంలో పరిశుభ్రత పాటించడం అయిన ఆహారం తీసుకోవడం, నొప్పి తగ్గించుకోవడానికి వైద్యులు సూచించిన మందులు వాడటం, తగినంత విశ్రాంతి తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఋతుక్రమ సమయంలో పరిశుభ్రత పాటించడం చాలా -ముఖ్యం శానిటరీ ప్యాడ్లు లేదా పాంపోనలను క్రమం తప్పకుండా మార్చుకోవాలి. తాజా పండ్లు, కూరగాయలు, దాన్యాలు, ప్రోటీన్లు అధికంగా వున్న ఆహారాన్ని తీసుకోవాలి. శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుకోవడానికి తగినన్ని నీళ్ళు తాగాలి. ప్రోసెస్ చేసిన ఆహారాలు, చక్కెర, క్రొవ్వుపదార్థాలు, ఎక్కువగా వున్న జంక్ఫుడ్ తీసుకోవడం తగ్గించాలి కాఫీ, మద్యం తీసుకోవడం తగ్గించడం మంచిది. తేలికపాటి వ్యాయామాలు, యోగి వంటివి చేయడం వల్ల కండరాలు రిలాక్సి అయ్యి తంతం క్రమంలో వచ్చే వాపి తగ్గుతుంది. విపరీతమైన రక్తశ్రావం, తీవ్ర మైన నీళ్ల వుంటే వైద్యులను సంప్రదించి మందు వాడాలి. పరిశుభ్రమైన క్లాత్లను లేదా శానిటరీ న్యాపిరినే లను వాడాలి. క్యాట్ ను ఎండలో ఆరవేసి జాగ్రత్తగా పరిచాలి. నిటరీ న్యాపీలను ఎక్కడ పడితే అక్కడ పడవీయ కూడదు. వాటిని పరిచుట్టి దంపే చెయ్యాలని తెలియజేసారు.

# యువతలోని సృజనాత్మకతను వెలుగులోకి తెద్దాం

## -పద్మశాలి సంఘ నాయకులు మురుగుల ప్రసాద్



**విస్సన్నపేట,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలం లో కనుమరుగవుతున్న చేనేత వృత్తిని అభివృద్ధి చేసే లక్ష్యంగా సహకారం అందించాలని పద్మ శాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్యను పద్మశాలి సామాజిక వర్గ నాయకుడు ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. నేత నేయాలని ఆసక్తి కలిగిన పద్మశాలి యువతకు సబ్సిడీపై మగ్గాలు అందించి వారి ఆర్థిక ఎదుగుదలకు సహకరించాలని ఆయన కోరారు. చేనేత ఉపకరణాలు ముడి ఉత్పక్తులు అందించాలన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోవేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ఊరేగింపు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు ఉపాధ్యాయులు ఘన సత్కారం



**కృత్తివెన్ను,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కృతీవెన్ను మండల రిసోర్స్ కార్యాలయం నందు జరిగిన కార్య క్రమంలో పలువురు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మరియు పదిహేను మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్య క్రమంలో మండల విద్యా శాఖ అధికారులు మోబిన్ భాను, ఎస్ కే డి వి ప్రసాదరావు, ఈ కార్య క్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు,రాజేంద్ర కుమార్ జగన్మోహనరావు,శేషసాయి రవిశంకర్,చంద్రశేఖర్,ఏడుకొండలు, పురుషోత్తం,రామకృష్ణ వీరాస్వామి, పట్టాభి,శేషగిరి, రఫీ ,పలువురు ఉపాధ్యాయులు హాజరైనారు.

# మూడు నియోజకవర్గాల ముచ్చటైన కూడలి
# ఇక వై వి రావు ఎస్టేట్ కి మహర్దశ

- అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న 43 ఎకరాల్లో 14 రోడ్లు
- త్రివేణి సంఘమంలా మూడు నియోజకవర్గాలను కలిపే వై వి రావు సర్కిల్
- కూతవేటు దూరంలోనే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం







(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోనే మూడు నియోజకవర్గ ముచ్చటైన కూడలి వై వి రావు ఎస్టేట్ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. ఇది నిజంగా ఓ ప్రత్యేకతను సంతరించుకున్న ఏకైక ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంపై ఇన్వెస్టర్ల దేగకన్ను పడింది. ఎందుకంటే విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 58 వ డివిజన్ పొడవునా సింగునగర్ బై పాస్ రోడ్డు ఉంది . ఈ రోడ్డు కు దక్షిణ దిక్కున విజయవాడతూర్పు నియోజకవర్గ పరిధిలోదే..... ఉత్తర దిక్కున గన్నవరం నియోజకవర్గ పరిధిలోనిదే...పశ్చిమ దిక్కున మైలవరం నియోజకవర్గ స్థాయిలోనీదే... ఈ మూడు నియోజకవర్గాలను కలుపుతూ వై వి రావు సర్కిల్ (“"త్రివేణి సంఘమంలా""") ఉంది...మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న .సి వి ఆర్ పై ఓవర్ బ్రిడ్జి ఎక్కి దక్షిణ దిక్కున కిందకు దిగితే విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోదే.... ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న వై వి రావు ఎస్టేట్స్ 43 ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన రోడ్డు ని కలుపుతూ 14 అడ్డ రోడ్లు ఉన్నాయి. ఇప్పుడు అంతర్గత దారులు సి సి రోడ్లు గా కొత్త హంగులు సంతరించుకొంటున్నాయి. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపట్టారు. వి ఎమ్ సి సాధారణ నిధులతో శుక్రవారం రూ 94 లక్షల 89 వేల అంచనాలతో సి సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ 86 లక్షల 49 వేల అంచనాలతో 1 లక్షా 50 వేల లీటర్ల సామర్ధ్యం గల వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తయ్యి ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. ఇదిలావుండగా 2002 లో ఈ వై వి రావు ఎస్టేట్స్ లో ప్లాటు లు కొన్నవారి ఎదురు చూపు నేటికీ ఫలించిందని స్థానికులు సంబరాలు చేసుకొంటున్నారు. అంతే కాకుండా తన నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనుల కొసం ఇప్పటికే రూ 250 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. వైవీ రావు ఎస్టేట్ లో సుమారు రూ.95 లక్షలతో నూతనంగా ఏర్పాటు చే యనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేయడం పట్ల వై వి రావు ఎస్టేట్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ విజయ సారథి హర్షం వ్యక్తం చేశారు. చేశారు. ఆయన మాట్లాడుతూ వై వి రావు ఎస్టేట్ అభివృద్ధి కొసం రాజకీయ పార్టీల కతీతంగా ప్రజా ప్రతినిధులు అందరూ తమ తమ సహకారాన్ని అందించారని వారికి రుణపడి ఉంటామన్నారు. స్థానికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రోడ్లు, డ్రెయినేజీ, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పిరియా జగదాంబ, ఎరుబోతు శ్రావణి, నేతలు కూర్మపు దుర్గారావు, ఎస్టేట్ అసోసియోషన్ పెద్దలు పాల్గొన్నారు.



ఎస్ విజయ సారధి, కార్యదర్శి
వైవి రావు ఎస్టేట్ ప్లాట్ & ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

# నగదు బదిలీ కేంద్రాలుగా రేషన్ దుకాణాలు

- కిలో బియ్యానికి రూ. 10 నుంచి రూ.15లు చెల్లిస్తున్న రేషన్ డీలర్లు
- మైలవరం, జి.కొండూరు మండలాల్లో పక్కదారి పడుతున్న పీడీఎస్ బియ్యం



జిల్లాలోని పలు రేషన్ దుకాణాలు నగదు బదిలీ కేంద్రాలుగా మారుతున్నాయి. నిరుపేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు ఉచితంగా రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. గతంలో కొందరు రేషన్ బియ్యం దళారులకు విక్రయించి నగదు తీసుకునేవారు. ప్రస్తుతం ఆ పంథా మారింది. రేషన్ దుకాణాల వద్దనే బియ్యం దందా బాహాటంగా సాగుతోంది.కొన్ని చోట్ల రేషన్ డీలర్లే దళారుల అవతారమెత్తి బియ్యం పంపిణీని నగదు బదిలీ కింద మార్చేశారు.బియ్యం కోటాకు బదులుగా కిలో బియ్యం డిమాండ్ బట్టి రూ.10 నుంచి రూ.15 ల వరకు లెక్కగట్టి మరీ కార్డు దారులకు నగదు ఇస్తున్నారు.కరోనా కష్ట కాలం నుంచి ఆహార భద్రత కింద కేంద్ర సర్కార్ వైట్ రేషన్ కార్డు దారులకు ఉచిత బియ్యం పంపిణీ పథకం కొనసాగిస్తోంది.ఈ బియ్యం తినలేని పలు కుటుంబాలు ప్రతినెలా బియ్యం కోటా తీసుకొని దళారులకు విక్రయిస్తున్నారు.తాజాగా రేషన్ డీలర్లే బియ్యం కొనుగోలుచేయడం చర్చనీయంశంగా మారింది.

**మైలవరం/జి.కొండూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం లోని 44 రేషన్ షాపులు ఉండగా వీటి పరిధిలో 22,192 కార్డులు ఉన్నాయి. అలాగే జి.కొండూరు మండలంలోని 38 రేషన్ షాపుల పరిధిలో 19,443 రేషన్ కార్డులు ఉన్నాయి.జిల్లా పౌరసరాఫరా శాఖ ద్వారా ప్రతి నెల ఈ రేషన్ షాపులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు.రేషన్ డీలర్లు కొంతమంది వినియోగదారులకు బియ్యం కు బదులు నగదు చెల్లిస్తున్నారు.ఇటీవల మైలవరం, ఇబ్రహీంపట్నం పోలీస్ లలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కేసులు కూడా నమోదయ్యాయి.ప్రభుత్వం రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని శతవిధాల ప్రయత్నిస్తున్న ప్పటికీ రేషన్ బియ్యం అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు.

**బయో మెట్రిక్ ద్వారా:** బియ్యం కార్డు దారులు నేరుగా వెళ్లి బయో మెట్రిక్ ద్వారా వేలిముద్ర వేసి నగదు తీసుకోవడం పలు ప్రాంతాల్లో పరిపాటిగా మారింది.దీంతో బియ్యం రేషన్ దుకాణాల నుంచే నేరుగా బ్లాక్ మార్కెట్‌కు చేరుతోందని తెలిసింది. డీలర్లు లబ్ధిదారుల ఆమోదంతో కార్డు దారుల బయోమెట్రిక్ తీసుకొని నగదు చెల్లిస్తు న్నారు.ఫలితంగా బియ్యం పక్కదారి పట్టిస్తున్న వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు. వినియోగదారుల నుంచి టన్నులకొద్దీ కొనుగోలు చేస్తున్న బియ్యం ను రేషన్ డీలర్లు రాత్రివేళ గుట్టు చప్పుడు కాకుండా బయటకు తరలిస్తు న్నారని వినికిడి. ఎలాంటి భయం లేకుండా డీలర్లే రేషన్ బియ్యం ను పక్కదారి పట్టిస్తుండటం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.రేషన్ బియ్యం వ్యాపారం డీలర్లకు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని వినియోగదా రులు అంటున్నారు.మైలవరం, జి.కొండూరు మండలాల్లో డీలర్లు నడుపుతున్న రేషన్ మాఫియాకు అధికారులు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సిందే.....!

తహశీల్దార్ల వివరణ:ఈ విషయంపై మైలవరం మండల తహశీల్దార్ అబ్దుల్ దరియా, జి.కొండూరు మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు ను వివరణ కోరగా వారు స్పందిస్తూ రేండంగా పరిశీలిస్తామని, డీలర్లు ఎవరైన నగదు బదిలీ కి పాల్పడితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఘనంగా గురుపూజోత్సవం




**కృత్తివెన్ను,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** గురు పూజోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు గురువులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ కొప్పినీడి సూర్య ప్రకాష్ మరియు, కె విజయ్ కుమార్ లను పాఠశాల సిబ్బంది , విద్యార్థులు వీరికి ఘనంగా సత్కారం చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు వీరిని దుశ్శాలువా, పూలదం డలతో సత్కారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుం టున్నామని అన్నారు. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ అతి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి ప్రతి ఉపాధ్యాయుడు పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని,సమాజ శ్రేయస్సు కొరకు పాటు పడాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, యేసు బాబు,రాజ్య లక్ష్మీ, మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కెవిఆర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం...




**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని కె.వి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లలే ఉపాధ్యాయుల పాత్ర పోషించి, పాఠ్య బోధన, క్రమశిక్షణ నిర్వహణ చేసినారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన కార్యక్రమంలోప్రధానోపాధ్యాయురాలు జల జ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పిల్లలలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ,ఉపాధ్యాయులకు పిల్లలకు మధ్య అనుబంధం పెరుగుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జలజకు ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులు అందరూ కలిసి సన్మానం చేయగా, ఆయా విద్యార్థులు వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు సన్మానం చేసి వారితో సత్కారం పొందారు. కొందరు విద్యార్థి ఉపాధ్యాయులకు హెచ్‌ఎం స్వయంగా సన్మానం చేయుట విశేషం. కార్యక్రమం మొత్తాన్ని తెలుగు ఉపాధ్యాయులు దైదా దానయ్య, బాణావతు రాములు చక్కగా సమన్వయం చేశారు. లెక్కల ఉపాధ్యాయులు గాయత్రి, హిందీ ఉపాధ్యాయుడు పీవీ నాగరాజులకు ప్రత్యేక సత్కారం చేశారు. చదువు విలువ గూర్చి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చక్కగా ఆకట్టుకున్నాయి. ఎనిమిదో తరగతి విద్యార్థులు గురువు విలువ గురించి చేసిన ప్రసంగం, పదవ తరగతి విద్యార్థులు తిరుమలేశ్వరి, సంజనలు చేసిన వ్యాఖ్యానం పలువురు ప్రశంసలకు నోచుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, సుబ్బారావు, జె మోహనరావు ,సాంబశివరావు, వెంకటేశ్వరరావు, లీల, సుమలత, భారతి, కరుణ, ఉష, కమల, మీరా తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన





**పిఠాపురం, సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** వార్డు సచివాలయం ఉద్యోగులు పడుతున్న బాధలను, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వారు నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు, పిఠాపురం మున్సిపాలిటీ వార్డు సచివాలయాల ఉద్యోగులు శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి, మన మిత్ర డోర్ టు డోర్ సర్వే, క్లస్టర్ మ్యాపింగ్ విధానానికి సంబంధించిన విధులను బహిష్కరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కనకారావుకు, ఆ రెండు విధులు బహిష్కరణకు సంబంధించిన విషయాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని వార్డు సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎరువులు బ్లాక్ మార్కెట్

- అన్నదాత పోరు విజయవంతం చేయండి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా



**కాకినాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఈనెల తొమ్మిదో తేదీన పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం దగ్గర జరగబోవు ఎరువులు బ్లాక్ మార్కెట్ అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాకినాడలో వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా,మాజీ మంత్రి తోట నరసింహం, మాజీ ఎంపీ వంగా గీతా,మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దాపురం వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దవులూరి దొరబాబు, వైసీపీ కో–ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు.

# నాగరాజు కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



**కోడూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదంలో కోడూరు మండలం విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన బత్తుల నాగరాజు శుక్రవారం మృతిచెందాడు. శనివారం అవనిగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నాగరాజు భౌతిక దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం





**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి. సమాజమంతా ఆనందంగా జీవించాలి అనే విశాల హృదయంతో, ఉన్నత ఆశయంతో, విలువలతో కూడిన వైద్య సేవలు అందిస్తున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మండలం లోని తోటచర్ల గ్రామంలో శనివారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 361 మంది వైద్య సేవలు పొంది ఉన్నారు. వారిలో జనరల్ వైద్య సేవలు పొందిన వారు 150 మంది, కంటి వైద్య సేవలు పొందినవారు 211 మంది,వారిలో కళ్ళజోడులు అవసరమైన వారు 111 మంది, కంటిలోపము ఉండి శుక్లముల ఆపరేషన్ అవసరమైనవిగా గుర్తించబడిన వారు 45 మంది, పొరలు ఉన్నవారు 7 మంది, మొత్తం 52 మంది కి ఆపరేషన్ అవసరమైనవిగా గుర్తించబడి ఉన్నవి. వీరందరినీ శంకర్ నేత్ర చికిత్సలయం విజయవాడ వారి వద్ద త్వరలో ఆపరేషన్లు చేయబడునని నిర్వాహకులు తెలిపారు .అలాగే ఈ వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందించబడినవి.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య , గ్రామ సొసైటీ చైర్మన్ వేముల వెంకటేశ్వరరావు , గ్రామ మాజీ సర్పంచ్ వేముల సైదేశ్వర రావు , ఎస్సీ సెల్ నాయకులు జిల్లేపల్లి సుధీర్ బాబు, హై స్కూల్ హెచ్‌ఎం లక్ష్మీ కుమారి , ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, బుక్ కిపర్లు, ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, వివిధ హోదాల్లో ఉన్న గ్రామ నాయకులు, జయప్రద ఫౌండేషన్ వాలంటీర్లు ఈ శిబిరానికి సేవలు అందించి ఉన్నారు. వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుచున్నా అని జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ తెలిపారు.

# వాలంటీర్ విధులను బహిష్కరించిన గ్రామ సచివాలయం ఉద్యోగులు

- నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన గ్రామ సచివాలయం ఉద్యోగులు
- ఇంచార్జ్ డిప్యూటీ ఎంపిడివో బసవలింగేశ్వర రావు కి వినతిపత్రం అందజేసిన ఉద్యోగుల ఐక్యవేదిక సంఘ సభ్యులు



**జి.కొండూరు,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి కొండూరు మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయ సిబ్బంది శనివారం వాలంటీర్ విధులను బహిష్కరించారు. నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇంచార్జ్ డిప్యూటీ ఎంపిడివో ఏటుకూరి బసవలింగేశ్వరరావు కి అందజేశారు.అనంతరం గ్రామ సచివాలయం సిబ్బంది తమ ఆవేదన వ్యక్తంచేశారు.గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌర సమస్యకు కారణం అవుతున్న వాలంటీర్ విధులు తమకు భారంగా మారాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక (AP VWSE JAC)ఈ నెల అనగా సెప్టెంబర్ 5న అధికారికం గా విడుదల చేసిన ఆదేశాలను పాటిస్తూ మా ఆవేదన వ్యక్తం చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే ఐక్యవేదిక ద్రుష్టికి ఉద్యోగుల మనోగతం సామాజిక మాధ్యమాల ద్వారా,చరవాణి ద్వారా తెలియజేశామన్నారు. పలుమార్లు అధికారులకు వినతి పత్రాల ద్వారా తెలియజేసినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో తాము ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. రోజు రోజుకూ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్నిమరింత దిగజారుస్తూ, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రాణ వాయువు లాంటి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల శక్తిని నిర్వీర్యం చేసేలా అధికార వర్గాలు ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరైనట్లు తెలిపారు. సెప్టెంబర్ 6వ తేదీ వాట్సాప్ సర్వీస్ కు సంభందించి అవగాహనా ప్రతీ ఇంటికి బలవంతంగా సర్వీస్ నమోదు చేయాలని అధికారులు ఇచ్చిన సాధ్యం కానీ ఆదేశాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ విధులు బహిష్కరిస్తు న్నామని తెలియజేశారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో విస్మయ గ్రాండ్ ఫినాలే - 2025

-విద్యార్థులు డేటా సైన్స్ స్టార్టప్‌లను రూపొందించాలి- ప్రొఫెసర్ సుమలత




**కాకినాడ,సెప్టెంబరు 6 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో విస్మయ 2025 గ్రాండ్ ఫినాలే రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీ.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో విస్మయ 2025 సదస్సు జరిగింది. డేటా సైన్స్ విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీసే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో గల అన్ని ఆదిత్య డిగ్రీ కళాశాలల డేటా సైన్స్ విద్యార్థులకు రెండు రోజుల సదస్సు నిర్వహించారు. రెండవ రోజు ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ ముందు మేల్కొన్న వాడికి విజయం వరిస్తుంది అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అధునాతన పోటీ ప్రపంచంలో ప్రాజెక్టులు, సర్టిఫికేషన్స్ ద్వారా సాంకేతికతను ఒడిసి పట్టిన వాడికే ఉత్తమ ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో చెప్పే పాఠాలకు భిన్నంగా ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాన్ని సాధించాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు బహుముఖ ప్రజ్ఞాశాలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అపారమైన కృషి అద్భుత విజయాలకు హేతువు అవుతుందని అన్నారు. ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణమైన ప్రతిభావంతులైన విద్యార్థులు కావాలని తెలిపారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్టీయూ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ సుమలత మాట్లాడుతూ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ప్రస్తుత మార్కెట్లో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు డేటా సైన్స్ స్టార్టప్‌లను రూపొందించాలని పిలుపునిచ్చారు. డేటా సైన్స్ డీన్ ఎం వరుణ్ రావు మాట్లాడుతూ ఇండస్ట్రీలో మారుతున్న టెక్నాలజీ, సాఫ్ట్వేర్ అంశాలను వివరించారు. కంప్యూటర్ రంగంలో డేటా సైన్స్ యొక్క ప్రాధాన్యత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 20 కళాశాలల నుండి 180 మంది డేటా సైన్స్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెసెషన్ డి బగ్గింగ్ స్ప్రింట్, థీమ్ బేస్డ్ ప్రాజెక్టు , డిజైన్ ఎక్స్ప్రెషన్ అరీనా వంటి పోటీలలో విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డేటా సైన్స్ విభాగాన్ని ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఐటీ మేనేజర్ ఆర్ కార్తీక్ , డేటా సైన్స్ విభాగాధిపతి జి. విజయలక్ష్మి , డేటా సైన్స్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188